ప్రజాశక్తి

ఆదివారం 7 డిసెంబరు 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

అమ్మో...స్క్రబ్ టైఫస్

• కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో 17 కేసులు
• ముదునూరుతో ఒకరు మృతి ?

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి, ఉయ్యూరు, గుడ్లవల్లేరు, కంచికచర్ల, మైలవరం : స్క్రబ్ టైఫస్ వ్యాధి చాపకిందనీరులా విస్తరిస్తోంది. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో 17 మంది వ్యాధిబారిన పడ్డారు. కృష్ణాజిల్లాల్లో ఇప్పటి వరకు 15 మందికి, ఎన్‌టిఆర్ జిల్లాలో ఇద్దరికి ఈ వ్యాధిసోకింది. వీరిలో ఎనిమిది మంది రికవరీ అయ్యారు. కృష్ణాజిల్లా బంటుమిల్లి పిహెచ్‌సి పరిధిలో ముగ్గురు, మచిలీపట్నం రైలుపేట అర్బన్ పిహెచ్‌సి పరిధిలో ఒకరు, గుడ్లవల్లేరు పిహెచ్‌సి పరిధిలో ఇద్దరు, పెదఅవుటపల్లి పిహెచ్‌సి పరిధిలో ఒకరు ఈ వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్నారు. ఉయ్యూరు మండలం కాటూరు పిహెచ్‌సి పరిధిలోని ముదునూరు గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న శివశంకర్ రాజు (44)కు వైద్యపరీక్షల్లో భాగంగా రక్త నమోనాలను తీసుకున్నారు. ఈనెల 4న శివశంకర్ మరణించాడు. ఆయన మృతి చెందిన తర్వాత రక్త నమూనాల ఫలితాలు వచ్చాయి. ఆ

ముదునూరు గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న వైద్య బృందం; మరణించిన శివశంకర్ రాజు (కింద)

వ్యక్తిలో స్క్రబ్ టైఫస్ లక్షణాలున్నాయని నిర్ధారణ అయినట్లు ప్రచారం జరుగుతోంది. కిడ్నీ వ్యాధి కారణంగా శివశంకర్ మరణించినట్లు కృష్ణాజిల్లా వైద్యాధికారి డాక్టర్ పి.యుగంధర్ చెబుతున్నారు.

ముదునూరులో వైద్య బృందం పర్యటన

ఉయ్యూరు మండలం ముదునూరుకు చెందిన బుట్టి శివశంకరరాజు స్క్రబ్ టైఫస్ వ్యాధితో మరణించడంతో గ్రామంలో వైద్య సిబ్బంది శనివారం సర్వే నిర్వహించింది. ఆరోగ్య సిబ్బంది వంద ఇళ్లను సర్వే చేశారు. డిఎంహెచ్ఒ డాక్టర్ యుగంధర్, కాటూరు ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్.శివరామకృష్ణ పాల్గొన్నారు. ఆదివారం కూడా గ్రామంలో ఇంటింటి సర్వే చేస్తామని తెలిపారు.

గుడ్లవల్లేరులో రెండు కేసులు

మండల కేంద్రమైన గుడ్లవలేరు నెహ్రూ నగర్‌లో రెండు స్క్రబ్ టైఫస్ కేసులు నమోదైనట్లు వైద్యులు శనివారం వెల్లడించారు. అనారోగ్యంతో గుడ్లవల్లేరు పిహెచ్‌సికి వచ్చిన ఇద్దరిని నుంచి రక్త నమూనాలు సేకరించి మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రికి పంపారు. ఇవి పాజిటివ్ కేసుగా నిర్ధారించారు. పామర్రుకు చెందిన అమలేశ్వరితోపాటు మరో మహిళకు పాజిటివ్ వచ్చింది. వీరి ఆరోగ్యం బాగానే ఉందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశస్విని తెలిపారు.

కంచికచర్ల, పాందుగలలో కేసులు

కంచికచర్లలో

పాందుగలలో

ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్లలో ఓ మహిళ వ్యాధి సోకింది. కంచికచర్ల ఇందిరాకాలనీకి చెందిన ఓ మహిళ జ్వరంతో బాధపడుతూ ఈనెల 3న విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో చేరింది. ఈనెల 5న పరీక్షల నిర్వహించగా, స్క్రబ్ టైఫస్ వ్యాధి చోకినట్లు వైద్యాధికారులు గుర్తించారు. ఆ సమాచారాన్ని కంచికచర్ల వైద్య, పంచాయతీ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మహిళ నివాస ప్రాంతాన్ని గుర్తించి బ్లీచింగ్ సున్నం, దోమల మందు పిచికారీ చేసినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తెలిపారు. జి.కొండూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సంకటి నాగరాజు, ఉదయలక్ష్మి దంపతులకు రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. మైలవరం మండలం పొందుగల గ్రామంలో ఉంటున్న నాయనమ్మ వద్ద ఉంటున్నాడు. బాలుడికి శుక్రవారం జ్వరం రావడంతో మైలవరం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్య చికిత్స కోసం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి స్క్రబ్ టైపస్‌గా గుర్తించి చికిత్స అందిస్తున్నారు. బాలుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అప్రమత్తమైన వైద్యాధికారి డాక్టర్ అరుణకుమారి బృందం పొందుగల గ్రామలో ఇంటింటి సర్వే నిర్వహించింది. మరో బాలుడికి దగ్గు జలుబు ఉన్నట్లు గుర్తించామని చంద్రాల ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక తెలిపారు. జి.కొండూరు మండలం వెంకటాపురం గ్రామంలో కూడా వైద్యాధికారులు అప్రమత్తమై ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో ఒకరికి సాధారణ జ్వరం ఉన్నట్లు గుర్తించారు. ఎంపిడిఒ అనురాధ, తహశీల్దారు అబ్దుల్ దరియా శనివారం పొందుగుల గ్రామంలో పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు.

కేసులపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతుండటంతో పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. కలెక్టర్ ఛాంబర్‌లో వైద్య అధికారులతో శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో కేసుల వివరాలను పరిశీలించారు. అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు జిల్లాలో మొత్తం 12 పాజిటివ్ కేసులు నమోదయ్యాయని తెలిపారు. జీజీహెచ్, సిహెచ్‌సీలు, పిహెచ్‌సీలు, ఉపకేంద్రాల్లో జ్వరం కేసులపై ప్రత్యేక ద ష్టి పెట్టి రక్త నమూనాలను జిల్లా ప్రజా ఆరోగ్య పరీక్షా కేంద్రానికి పంపుతున్నట్లు తెలిపారు. మూడు రోజులకు మించి జ్వరం ఉన్నా, దద్దుర్లు లేదా ఎస్కార్ కనిపిస్తే వెంటనే ప్రభుత్వాస్పత్రిని సంప్రదించాలన్నారు.

నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటు చేయాలి

మంత్రి కందుల దుర్గేష్

'కృష్ణవేణి' సంగీత నీరాజనం ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : సంగీత, సాహిత్య వారసత్వాలను భావితరాలకు అందించాల్సిన అవసరం అందరిపై ఉందని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో రెండు రోజులపాటు జరిగే కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని మంత్రి దుర్గేష్ శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కేటాయించాలని ఇప్పటికే కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రొమలో కేంద్ర పర్యాటక శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ వెంకట్రామన్ హెగ్డే, రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పాల్గొన్నారు. తొలుత మంత్రి కందుల... కళాక్షేత్రం ఆవరణలో ఏర్పాటు చేసిన కొండపల్లి, ఏటికొప్పాక, చేనేత వస్త్రాలు, పర్యాటక స్టాళ్లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో కేంద్ర టూరిజం శాఖ సంచాలకులు (సౌత్) డి.వెంకటేశన్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జునరావు, కర్ణాటక శాస్త్రీయ విద్వాంసులు మల్లాది రవి కుమార్ పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి కందుల దుర్గేష్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో

విద్యా రంగం నిర్వీర్యం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్

ప్రజాశక్తి - తిరువూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్న కుమార్ అన్నారు. కేంద్ర విశ్వ విద్యాలయాలకు నిధులు కేటాయించడం లేదని, యూనివర్సిటీలలో అనేక లెక్చలర్, ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఎన్టీఆర్ జిల్లా 53వ మహాసభలో భాగంగా శనివారం ప్రతినిధుల సభ జరిగింది. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ మహాసభలో ప్రసన్న కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో సగం మెడికల్ సీట్లు అమ్ముకుంటే ఎస్ఎఫ్ఐ పెద్దఎత్తున ప్రతిఘటించిందన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మొత్తం కళాశాలలనే ప్రైవేట్ వ్యక్తులకు అమ్మేసే ప్రయత్నం చేస్తోందన్నారు. దీనివల్ల పేద, ఎస్‌సి, ఎస్‌టి, బిసి విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందన్నారు. పేదలకు వైద్యం కూడా అందదని అవేదన వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ చేస్తున్న ఆందోళనలో విద్యార్థులు, ప్రజాతంత్రవాదులు భాగస్వాములు కావాలని పిలువు నిచ్చారు. జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రెండు రోజులపాటు జరిగిన జిల్లా మహాసభలో విద్యా రంగ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి.కుమార స్వామి, జిల్లా నాయకులు కుమార్ నాయక్, ప్రణీత, మండల నాయకులు రాఖీ, ప్రసాద్, పెద్దబాబు, వివిధ మండలాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాసభలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్

అంబేద్కర్‌కు నివాళి

ఎస్ఆర్ఆర్‌లో...

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణకాంత్, సిద్దార్థ ఐఎఎస్ అకాడమీ డైరెక్టర్ మన్నం రాజారావు, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి, నాయకులు జి.నటరాజ్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారావు, జగదీష్, ఆదాయ పన్నుల శాఖ అధికారి రాఘవులు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ఎ అశోక్, కిక్ ఫర్ యుపిఎస్సి కండెల్లి సుధీర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజారావు అధ్యక్షతన జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. దేశంలో కులనిర్మూలన జరగాలన్నారు. ఇందుకు కులనిర్మూలన ఉద్యమాలు జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశరరావు, గుడిసె అమతరావు, టి.శేఖర్, జ్ఞానరత్నం, కోటేశ్వరరావు, టిపి బాబు, నరిసింహారావు, లెక్సరర్లు సుధాకర్, మహర్షి, రాణి పాల్గొన్నారు. కళాక్షేత్రం సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి, స్మృతివనంలో అంబేద్కర్ చిత్ర పటానికి ఇండియన్ అంబేద్కర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి తారకప్రసాద్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ సొసైటీ రాష్ట్ర నాయకులు టి.వెంకటేష్, యు.ఎ.నేతాజీ, ఎం.కోటేశ్వరరావు, ఇమ్రాన్ పాల్గొన్నారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురునానక్ నగర్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ రాష్ట్ర నాయకులు గుర్రం రామారావు, బేతాల సుదర్శనం, వంజ జాన్, పిల్లి రాజు, డాక్టర్ యు.తారకప్రసాద్, ఉప్పులేటి నేతాజీ, టి.వెంకటేష్ పాల్గొన్నారు. యలమంచిలి కాంప్లెక్స్ ఆవరణలో జనహిత వేదిక ఆధ్వర్యాన అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. వేదిక నాయకులు యు.ఎ.నేతాజీ ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ రిటైర్డు చీఫ్ ఇంజినీర్ అంకయ్య పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సభలో నత్తా మూర్తి, వెంకటేశ్వరరావు, ఇంజినీర్ వెంకట్రావ్, రాములు, పలువురు సుమమాల నాయకులు పాల్గొన్నారు కె.ఆదిశేషారావు వందన సమర్పణ చేశారు.

కళాక్షేత్రం వద్ద

యలమంచిలి కాంప్లెక్స్ ఆవరణలో

అంబేద్కర్, సావిత్రికి ఘన నివాళులు

విజయవాడ : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌కు, మహానటి సావిత్రికి శనివారం పలువురు ఘన నివాళులర్పించారు. గాంధీనగర్ కౌతా పూర్ణానందం సత్రంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించే కార్యక్రమం కె.డేవిడ్ రాజు ఆధ్వర్యంలో, తెలుగు సినిమాను కొన్ని దశాబ్దాలు ఏలిన మహానటి సావిత్రి 90వ జయంతి సందర్భంగా కళాక్షేత్రం ఆవరణలో ఆమె విగ్రహం వద్ద నివాళులర్పించే కార్యక్రమం 'మహానటి సావిత్రి కళాపీఠం' అధ్యక్షురాలు డాక్టర్ పరుచూరు విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమాల్లో ప్రముఖ అడ్వోకేట్ వి.హజరతయ్య గుప్తా, బివి.వీరభద్రరావు, ప్రసూనారామన్, ప్రబల శ్రీనివాసరావు, పి.సునీత, లక్ష్మణ్ నాయక్, ఆర్.మధుసూదన్ రావు, వేణు, గోవింద్, రైల్వేశేఖర్, సింగంపల్లి రమణ, పాల్గొన్నారు.

పాస్ పోర్ట్ పోయినది

ఎన్టీఆర్ జిల్లా మైలవరం రాజాపేటకు చెందిన దేవకి రాజేష్ s/o సుబ్రహ్మణ్యం అనే నాకు భారత ప్రభుత్వం వారు **B8535692** నంబర్ గల పాస్ పోర్ట్ ను విజయవాడ పాస్ పోర్ట్ సేవా కేంద్రం వారు మంజూరు చేసి ఉన్నారు. భారత ప్రభుత్వం వారు మంజూరు చేసిన నా పాస్ పోర్టును తీసుకొని జిరాక్స్ నిమిత్తం గత నెల 17వ తేదీన ఇంటి వద్ద నుండి మైలవరం సెంటర్ కు వెళుతుండగా మార్గమధ్యంలో ఎక్కడో జారిపోయింది. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్ కు సమాచారం అందించగలరు. సెల్ : 8555030343

కోర్టు నోటీస్
మహారాజా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందిగామ యందు
ఓ ఎస్ నెంబర్: 167/2025

బిట్వీన్:
శరణం ప్రసాద్ .... వాది
అండ్
పాలపర్తి వెంకటేశ్వరరావు .... ప్రతివాది
ప్రతివాది 1 : పాలపర్తి వెంకటేశ్వరరావు తండ్రి సత్యనారాయణ హిందూ వయసు 36 సంవత్సరాలు కోనాయిపాలెం (గ్రామం), చందర్లపాడు (మండలం) ... ప్రతివాది

పై నెంబర్ కేసులో ప్రతివాది అయినా మీరు మీ హాజరు నిమిత్తం ది 10/12/2025 తేదీన శ్రీ కోర్ట్ వారి ఎదుట వాయిదా యున్నది. మీరు ది.10/12/ 2025వ తేదీ ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరు అయి మీకు శ్రీ కోర్ట్ వారి ఎదుట ఏమైనా ఆక్షేపణలు ఉంటే తెలియపరచుకొనగలరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్యామల నరసింహారెడ్డి,
రావూరి వీర లక్ష్మీనారాయణ,
పల్లపు రవికుమార్,
సలవాది జ్యోతి
వాది తరపున అడ్వకేట్స్,
జగ్గయ్యపేట. సెల్ నెం.98481 46477

IN THE HON'BLE COURT OF THE CIVIL JUDGE, (SENIOR DIVISION) SOMPETA, SRIKAKULAM DIST
H.M.O.P. NO. 113/2024

Between:-
Mutyala Jhansi Rani,
W/o Mutyala Harikrishna ..... Petitioner
Versus:-
Mutyala Harikrishna, S/o Late Gandhi, ...Respondent

NOTICE FOR SUBSTITUTED SERVICE

To,
MUTYALA HARIKRISHANA, S/o Late Gandhi, residing at: Door No. 12-91/1, Danam Thota, Gandhi Nagar, Nuzvidu, Krishna District, Andhra Pradesh,

That the Petitioner Mutyala Jhansi Rani has filed above H.M.O.P. before the Hon'ble Senior Civil Judge Court, Sompeta, seeking divorce under Section 13(1)(ia) of the H. M Act, 1955.

The respondent is hereby directed to appear before the Hon'ble Court either in person or through an advocate on **15-12-2025** and file his counter, failing which the case will be heard and decided ex parte, according to law.

K. GOVARDHANA RAO
S. V. V. PRASADARAO
ADVOCATES,
SOMPETA, PH. 8919743755.

మహారాజశ్రీ శ్రీకాకుళం అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P:No: 140/2025

Between:-
సంతోష్ బాబు బుయ్యాల ....పిటిషనర్
And:-
కృష్ణంశెట్టి మౌనిక కృష్ణ .....రెస్పాండెంటు

To,
కృష్ణంశెట్టి మౌనిక కృష్ణ, D/o కృష్ణంశెట్టి విజయకృష్ణ, ప్లాట్ నెం:51, LIG - II, ఉడాకాలనీ, రాజీవ్ నగర్, ఓవర్ హెడ్ ట్యాంకు దగ్గర, విజయవాడ, Pin: 520015

పై నంబరు పిటిషన్ లో పిటిషనర్ మీపై విడాకులు కోరుతూ SECTION 13(1)(ia) (ib) OF HINDU MARRIAGE ACT ప్రకారం, పై నంబరు పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్ లో మీ హాజరు నిమిత్తం **తేదీ 05-01-2026న వాయిదా నాడు ఉ॥ 10.30 గం॥లకు** మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని పై కోర్టులో, వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేయవలెను లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించడమగునని ఈ నోటీసు మూలముగా తెలియజేయడమైనది.

(వాయిదా తేదీ 05-01-2026
కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)

బైరి జగదీశ్వరరావు
న్యాయవాది,
శ్రీకాకుళం,సెల్: 9440593987.

A.G. & S.G.
SIDDHARTHA DEGREE COLLEGE
OF ARTS & SCIENCE, VUYYURU,
Ph.(08676) 233267, 90141 89396; email: agsgsiddhartha@gmail.com
(An Autonomous College in the Jurisdiction of Krishna University, Machilipatnam
(Re-accreditedat level "A" (3rd cycle) by the NAAC)
(Sponsors: SIDDHARTHA ACADEMY OF GENERAL & TECHNICAL EDUCATION)
SPOT / CATEGORY B ADMISSIONS INTO
M.Sc.ORGANIC CHEMSITRY & COMPUTER SCIENCE

Eligible candidates can obtain the application form and detailed information from the college office or can be downloaded from our college website for seeking admission into Post-Graduate Programmes under Spot Admissions for leftover vacancies / Not reported / Dropouts / Cancelled seats and 30% of Category B seats in our college for the year 2025-26 as per the following Schedule :
Eligibility : As per the Guidelines of the APSCHE
Commencement of issue of application forms : 08-12-2025
Last date for submission of filled in application : 12-12-2025
Processing fee is to be paid to APSCHE
Fee reimbursement is not applicable
Vuyyuru
Dt.6.12.2025
(Dr.M.Sivanadh)
PRINCIPAL

ఎపి సిపిడిసిఎల్ కార్యాలయంలో...

విజయవాడ : స్థానిక పాలిటెక్నిక్ కాలేజీ ఆవరణలో గల విద్యుత్ నిలయం ఏపీసీపీడీసీఎల్ కార్యాలయంలో డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి సీఎండీ పి.పుల్లా రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టరు టెక్నికల్ మురళీకృష్ణ యాదవ్, డైరెక్టరు ప్రాజెక్టు టివిఎస్-ఎస్ మూర్తి, డైరెక్టర్ ఫైనాన్స్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రకటన
PROCLAMATION REQUIRING THE APPEARANCE OF A PERSON ACCUSED (SECTION 82 CR.P.C)
మహారాజశ్రీ మూడవ అదనపు చీఫ్ జ్యుడిషల్ మేజిస్ట్రేట్ కోర్ట్ విజయవాడ
C.C.No.238/2021

Between
M/s.శ్రీ గోకులం చిట్ & ఫైనాన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
బిజినెస్ మేనేజర్ K.N.V.రమణ
మరియు ... కంప్లైనంట్
పబ్బిశెట్టి హిమబిందు, W/o. శ్రీనివాస
ఫ్లాట్ నెం.301, ఎమరాల్డ్ టవర్స్, నియర్ వెంకయ్య స్వామి టెంపుల్, గొల్లపూడి, ఎన్.టి.ఆర్.జిల్లా - 521225.
...ముద్దాయి

పై కేసు లో ఉన్న కంప్లైనంట్ కంపెనీ పబ్బిశెట్టి హిమబిందు పై చెక్కు బౌన్స్ సెక్షన్ 138 నేగోసిబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ ప్రకారం కేసు వేసి ఉన్నారు. శ్రీ కోర్ట్ వారు కేసు సమ్మన్లు పంపించగా మీరు సమ్మన్లు తీసుకోని కోర్ట్ కి హాజరు అవ్వకపోవడం వలన శ్రీ కోర్ట్ వారు మీ పై అరెస్ట్ వారంట్ జారీ చేసి ఉన్నారు. మీరు మీ అడ్రస్ నందు ఎన్ని సార్లు కంపెనీ వారు, పోలీస్ వారు వచ్చిన మీరు కావాలని కనపడకుండా తిరుగుచున్నారు ఈ కేసు లో మీరు ఉద్దేశపూర్వకంగా హాజరు అవ్వకుండా ఉన్నారు. శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం మీరు 02-01-2026 వ తేదీన ఉదయం 10.30 గంటలకు కోర్టుకు హాజరు అవ్వవలిసిందిగా కోరుచున్నాము. మీరు హాజరు అవ్వని పక్షంలో శ్రీ కోర్ట్ వారు మీరు కోర్ట్‌కి హాజరు అవ్వలేదు అని తీర్మానం చేసెదరు.

వాయిదా తేదీ 02-01-2026
// కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారం //
విజయవాడ.
తేది.28/11/2025
బెవర అచ్యుతేశ్వర్, గుండు గంగాధర్, కంప్లైనంట్ తరుపు అడ్వకేట్స్.

ప్రకటన
PROCLAMATION REQUIRING THE APPEARANCE OF A PERSON ACCUSED (SECTION 82 CR.P.C)
మహారాజశ్రీ మూడవ అదనపు చీఫ్ జ్యుడిషల్ మేజిస్ట్రేట్ కోర్ట్ విజయవాడ
C.C.No.4552/2020

Between
M/s.శ్రీ గోకులం చిట్ & ఫైనాన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
బిజినెస్ మేనేజర్ K.N.V.రమణ
మరియు ... కంప్లైనంట్
జాయిస్ జి W/o. మాణిక్ రాజ్
డోర్ నెం.29-11-9, రాజ్ మోటార్స్ & కో, మల్లాదివారి స్ట్రీట్, గవర్నరుపేట, విజయవాడ - 520002. ...ముద్దాయి

పై కేసు లో ఉన్న కంప్లైనంట్ కంపెనీ జాయిస్ జి పై చెక్కు బౌన్స్ సెక్షన్ 138 నేగోసిబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ ప్రకారం కేసు వేసి ఉన్నారు. శ్రీ కోర్ట్ వారు కేసు సమ్మన్లు పంపించగా మీరు సమ్మన్లు తీసుకోని కోర్ట్ కి హాజరు అవ్వకపోవడం వలన శ్రీ కోర్ట్ వారు మీ పై అరెస్ట్ వారంట్ జారీ చేసి ఉన్నారు. మీరు మీ అడ్రస్ నందు ఎన్ని సార్లు కంపెనీ వారు, పోలీస్ వారు వచ్చిన మీరు కావాలని కనపడకుండా తిరుగుచున్నారు ఈ కేసు లో మీరు ఉద్దేశపూర్వకంగా హాజరు అవ్వకుండా ఉన్నారు. శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం మీరు 30-01-2026 వ తేదీన ఉదయం 10.30 గంటలకు కోర్టుకు హాజరు అవ్వవలిసిందిగా కోరుచున్నాము. మీరు హాజరు అవ్వని పక్షంలో శ్రీ కోర్ట్ వారు మీరు కోర్ట్‌కి హాజరు అవ్వలేదు అని తీర్మానం చేసెదరు.

వాయిదా తేదీ 30-01-2026
// కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారం //
విజయవాడ.
తేది.28/11/2025
బెవర అచ్యుతేశ్వర్, గుండు గంగాధర్, కంప్లైనంట్ తరుపు అడ్వకేట్స్.

ప్రకటన
PROCLAMATION REQUIRING THE APPEARANCE OF A PERSON ACCUSED (SECTION 82 CR.P.C)
మహారాజశ్రీ మూడవ అదనపు చీఫ్ జ్యుడిషల్ మేజిస్ట్రేట్ కోర్ట్ విజయవాడ
C.C.No.1367/2021

Between
M/s.శ్రీ గోకులం చిట్ & ఫైనాన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
బిజినెస్ మేనేజర్ K.N.V.రమణ
మరియు ... కంప్లైనంట్
ఉప్పు అంజనేయులు, S/o. మస్తాన్
సాయి ప్రియ టైలరింగ్ & రెడీమేడ్స్, VNR బిల్డింగ్స్, సారంగంరోడ్డు, చిట్టినగర్, విజయవాడ-520009. ...ముద్దాయి

పై కేసు లో ఉన్న కంప్లైనంట్ కంపెనీ ఉప్పు ఆంజనేయులు పై చెక్కు బౌన్స్ సెక్షన్ 138 నేగోసిబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ ప్రకారం కేసు వేసి ఉన్నారు. శ్రీ కోర్ట్ వారు కేసు సమ్మన్లు పంపించగా మీరు సమ్మన్లు తీసుకోని కోర్ట్ కి హాజరు అవ్వకపోవడం వలన శ్రీ కోర్ట్ వారు మీ పై అరెస్ట్ వారంట్ జారీ చేసి ఉన్నారు. మీరు మీ అడ్రస్ నందు ఎన్ని సార్లు కంపెనీ వారు, పోలీస్ వారు వచ్చిన మీరు కావాలని కనపడకుండా తిరుగుచున్నారు ఈ కేసు లో మీరు ఉద్దేశపూర్వకంగా హాజరు అవ్వకుండా ఉన్నారు. శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం మీరు 02-01-2026 వ తేదీన ఉదయం 10.30 గంటలకు కోర్టుకు హాజరు అవ్వవలిసిందిగా కోరుచున్నాము. మీరు హాజరు అవ్వని పక్షంలో శ్రీ కోర్ట్ వారు మీరు కోర్ట్‌కి హాజరు అవ్వలేదు అని తీర్మానం చేసెదరు.

వాయిదా తేదీ 02-01-2026
// కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారం //
విజయవాడ.
తేది.28/11/2025
బెవర అచ్యుతేశ్వర్, గుండు గంగాధర్, కంప్లైనంట్ తరుపు అడ్వకేట్స్.

ప్రకటన

నా క్లయింటున్ను ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, మహంతిపురం, మస్తాన్ వీధి, డోర్ నెం. 7-9-32 కాపురస్తుడైన లేటు తూనుగుంట్ల గోపాలరావు గారి కుమారుడు తూనుగుంట్ల వెంకట నాగ సుబ్రహ్మణ్యం గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియ జేయునది ఏమనగా నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖాలా స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, కొండ శేరిలింగంపల్లి, ఫ్లాట్ నెం. 307, సత్యసాయి రెసిడెన్సీ, డోర్ నెం.1-55/193 కాపురస్తుడైన కె.బి.భాస్కరరావు గారి కుమారుడు కూరపాటి ప్రవీణ్‌కుమార్‌గారి నుండి విక్రయ అగ్రిమెంట్ పొంది క్రయ దస్తావేజులు పొందుటకు సిద్ధముగా వున్నారు. కావున ఈదిగువ షెడ్యూలు విక్రయమును గూర్చి ఎవరికైనా ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన తేది లగాయతు 7 రోజులలోగా తగు ఆధారాలతో దిగువ అడ్రస్సునకు రిజిష్టరు పోస్టు ద్వారా అభ్యంతరములు తెలియపరచ గలరు. గడువు కాలము తదుపరి వచ్చెడి అభ్యంతరములు పరిగణనలోనికి తీసుకొనబడవు.

షెడ్యూలు: ఎన్.టి.ఆర్‌జిల్లా విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ టౌన్, భవానీపురం, ఎ.పి.హెచ్.బి. కాలనీలోని ఆస్తికి భవానీ పురం ఆర్.యస్.నెం.47రు, ఎల్.పి.నెం.20/2005రు, యం.ఐ.జి. బ్లాకు నెం.6రు, ప్లాటు నెం.2సి రు, సమీప డోరు నెం. 76-1-1 ఎమ్.ఐ.జి.రు దాఖలా స్థిరాస్తికి హద్దులు:
తూర్పు: ప్లాటు నెం.2-డి
దక్షిణం: అ. 30-0లు వెడల్పు గల రోడ్డు
పడమర: ప్లాటు నెం.2-బి
ఉత్తరం: అ.30-0లు వెడల్పు గల రోడ్డు.
పై నాలుగు హద్దుల మధ్య చ॥గ॥ 158-67 ఖాళీ నివేశన స్థలం
తేది : 05-12-2025

ముప్పల జయప్రకాష్, న్యాయవాది,
డోర్ నెం.9-43-20, మహంతిపురం,
అప్పలస్వామి వీధి, విజయవాడ - 520001
సెల్ నెం: 9848075114

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన విజయవాడ, అయ్యప్పనగర్ వాస్తవ్యులు కమ్మిలి మల్లిఖార్జునరావు గారి భార్య కమ్మిలి వరలక్ష్మి గారు ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని బోయిళ్ళ వెంకటేశ్వర్లు గారి కుమారుడు బోయిళ్ళ శ్రీనాథ్ గారి నుండి క్రయము పొంది కొంత మొత్తము అడ్వాన్సు చెల్లించి విక్రయ ఖరారు నామా చేసికొనియున్నారు. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎటువంటి క్లయిములు, అభ్యంతరములు ఉన్న యెడల ఈ రోజు నుండి 10 రోజుల లోపల ఈ దిగువ తెలిపిన అడ్రస్సు నకు లిఖితపూర్వకముగా తెలియచేయ వలసినది. గడువు దాటిన తర్వాత వచ్చు వాటిని అభ్యంతరముగా పరిగణింపబడవు. ముచ్చు వెంకటేశ్వర్లు గారి భార్య ముచ్చు జయమ్మ, వీరి కుమారుడు ముచ్చు శ్రీనివాస్, వీరి కుమార్తెలు ముచ్చు శిరీష, ముచ్చు ప్రియదర్శిని వగైరాల వలన బోయిళ్ళ శ్రీనాథ్ గారు క్రయము పొంది విజయవాడ పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ది.27-09-2025వ తేదీన 1వ పుస్తకము, దస్తావేజు నెం.15079/2025గా రిజిస్టరు కాబడిన రీత్యా సంక్రమించిన ఆస్తి వివరము.

షెడ్యూలు

1వ అయిటం : ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ రిజిస్ట్రారు వారి పరిధిలోని, పటమట జాయింటు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ, పటమట, అయ్యప్పనగర్, వీరసావర్కర్ వీధిలో గల రీ సర్వే నెం.215/1, రెవెన్యూ వార్డు నెం.10, డోరు నెం.76-6/6-5, పూర్వపు డోరు నెం.76-6/5-6, దాఖలా 1081 చ.గ.లు
తూర్పు : వీరసావర్కర్ రోడ్డు
దక్షిణం : ఎ.గోపాలకృష్ణమూర్తి గారి ఆస్తి
పడమర : నెహ్రూ రోడ్డు
ఉత్తరం : నేరెళ్ళ సత్యనాగేశ్వరరావు గారి ఆస్తి
2వ అయిటం : 1వ అయిటం ఆస్తిలో నిర్మింపబడిన "వోల్టాస్ అవెన్యూ" నందు T-3, Flat No.403, నెంబరు గల ఫ్లాటునకు హద్దులు :
తూర్పు : కామన్ కారిడార్ పడమర : ఓపెన్ టు స్కై
దక్షిణం : ఓపెన్ టు స్కై ఉత్తరం : ఓపెన్ టు స్కై

ఇట్లు
బత్తిన హరిరామ్, న్యాయవాది
41-11-9/3, బాబూరావు వీధి, కృష్ణలంక,
నాయుడుపేట, విజయవాడ. 9866160097

హోంగార్డుల సంక్షేమానికి కృషి

ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జిల్లా అడిషనల్ ఎస్‌పి వి.వి నాయుడు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజా సేవ కోసం ఏర్పడిన రక్షక దళం హెూమ్ గార్డ్స్ అని జిల్లా అడిషనల్ ఎస్పీ వి.వినాయుడు అన్నారు. హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 63 వ హెూంగార్డ్స్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వి.వి నాయుడు మాట్లాడుతూ స్వచ్ఛందంగా ప్రజా సేవ కోసం ఏర్పడిన రక్షక దళం హెూమ్ గార్డ్స్ అని, కేవలం అతి తక్కువ గౌరవ వేతనంతో ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిగా విజయవాడ నగరంలో హెూంగార్డ్ రక్షక దళం ఏర్పాటైందన్నారు. జిల్లాలో పనిచేస్తున్న హెూంగార్డుల సంక్షేమానికి పోలీసు శాఖ ఎల్లవేళల కృషి చేస్తుందన్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఇతర పోలీసు అధికారులతో కలిసి హెూం గార్డ్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా పోలీసు కార్యాలయం నుండి లక్ష్మి టాకీస్ సెంటర్ వరకు అనంతరం పోలీసు కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్ర మంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ , డిఎస్పీలు సిహెచ్ రాజా, వి ధీరజ్ నీల్, టి.విద్యశ్రీ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

568 మంది రోగులకు ఉచిత పరీక్షలు

ప్రజాశక్తి -గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు వైద్య శిబిరంలో ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య పరీక్షలు చేశారు. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి 568మందికి రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆరోగ్య సమస్య ఉన్న రోగులకు డాక్టర్ సి.ఎల్. వెంకట్రావు, దంత సమస్యలకు ఏలూరు సెయింట్ జోసఫ్ డెంటల్ వైద్యులు, గుండె సంబంధ వ్యాధులకు విజయవాడ సిటీఆర్ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు తమ వైద్య సేవలను రోగులకు అందించారు. అనంతరం ఉచిత మందులను పంపిణీ చేశారు. ఆదివారం విజయవాడ కామినేని హాస్పటల్, విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, గుడివాడ హెూమియో డాక్టర్ భవాని, హైదరాబాదు మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ హరిహర్ వైద్య పరీక్షలు చేయనున్నట్లు డాక్టర్ వెంకట్రావు తెలిపారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవర్గ పరిధి లో రూ.18 కోట్లతో ఆర్అండ్‌బి రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. శు క్రవారం సాయంత్రం గుడివాడ రూరల్ మండలం దొండపాడు - మోటూరు రహదారికి రూ.2 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్జీఎస్, జిల్లా పరిషత్, సిఎస్ఆర్ నిధులు కోట్లాది రూపాయలతో పెద్ద ఎత్తున రహదారుల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి- మోపిదేవి : మోపిదేవి గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని రాష్ట్ర లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ ఎన్. మధుసూదన్‌రెడ్డి శనివారం దర్శించుకున్నారు. అలాగే మాజీ ఎంఎల్ఏ మంతెన రామరాజు, రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ కనపర్తి శ్రీనివాస రావులు కూడా దర్శించు కున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ (ఎస్పి) కొమ్మిశెట్టి ప్రసాదరావు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వీరందరికీ స్వామివారి చిత్ర పటాన్ని, తీర్థ ప్రసాదాలు ఆలయ డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు అందజేశారు.

ముగిసిన సమైఖ్య గమ్య రచనా శిక్షణా తరగతులు

శిక్షణా తరగతులలో పాల్గొన్న సమైఖ్య సభ్యులు

ప్రజాశక్తి - గుడివాడ : సభ్యుల శక్తి సామర్థ్యాలు పెరగాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నర్రా సత్యభామ పేర్కొన్నారు. స్థానిక గుడివాడ ఏపిఎం కార్యాలయంలో గత మూడు రోజులుగా సమైఖ్య గమ్య రచనా శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డే - ఎన్ఆర్ఎల్ఎం లో భాగంగా జరిగిన శిక్షణా తరగతులలో మొదటి, రెండవ విడతలలో 12 మండలాలను ఆదర్శ మండలాలుగా గుర్తించామన్నారు. మూడవ విడతలో గుడివాడ, చల్లపల్లి, పెనమలూరు మండలాలను మోడల్ మండలాలుగా గుర్తించా మన్నారు. సంస్థల బలోపేతంతో పాటు స్వయం నియంత్రణ కలిగి ఉండాలన్నారు. రెండవ రోజు డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై హరినాథ్ సందర్శించి సమాఖ్య సభ్యులను ఉద్దేశించి మండల సమాఖ్య సంఘ సభ్యులకు, వారి కుటుంబాలకు ఉపయోగపడే మంచి లక్ష్యాలు పెట్టుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఇన్‌ఛార్జి ఏపిఎం పాండురంగ ప్రసాద్, సిసిలు, విఓఎలు హాజరయ్యారు.

ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణానికి స్థలం వితరణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరంలో రూ.36లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించనున్న ఆరోగ్య ప్రాథమిక ఉప కేంద్ర నిర్మాణానికి దాత, శ్రీ కొండలమ్మ దేవస్థాన తొలి ఛైర్మన్ తాళ్లూరి మాధవ 8సెంట్ల స్థలాన్ని వితరణగా ఇచ్చారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు తాను రిజిస్ట్రేషన్ చేసిన పత్రాల్ని అందించారు. కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచి మన్నెం పద్మావతి, నరసింహారావు దంపతులు ఉన్నారు.

అవనిగడ్డలో కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం వైద్య విద్యను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమాల్లో భాగంగా శనివారం అవనిగడ్డలో మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, యువ నాయకులు సింహాద్రి వికాస్ ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ ప్రధాన సెంటర్ నందు ప్రతి షాపు వద్దకు , బస్ స్టాండ్, ఆటో స్టాండ్ ల వద్దకు వెళ్లి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గంలో 40 వేలకు పైగా సంతకాలు సేకరించామని, ఈ నెల 10వ తేదీ నాటికి 50 వేలకు పైగా సంతకాలు సేకరించి ఈ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. అవనిగడ్డ జడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ (లచ్చి) పార్టీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు పాల్గొన్నారు

చోరీ కేసులో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-పామర్రు : ఈనెల ఒకటో తేదీ అర్ధరాత్రి పామర్రు లోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానంలో దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పామర్రు సీఐ వి సుధాకర్ శనివారం తెలిపారు. హుండీ పగలగొట్టి సుమారు 4 వేల రూపాయల సొమ్మును దొంగలు అపహరించారని దేవాలయ కమిటీ ఛైర్మన్ వర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మూడు ప్రత్యేక బృందాలుగా వెళ్లి సాంకేతిక ఆధారాతో నేరస్తులను గుర్తించామని తెలిపారు. బాపట్ల జిల్లా నడిమపల్లి గ్రామానికి చెందిన చందోలు జస్వంత్, చెరుకుపల్లి మండలం అలపర్రు అగ్రహారం గ్రామానికి చెందిన షేక్ మున్నాలతోపాటు నగరం మండలంకు చెందిన ముద్దాయి మున్నా బావమరిదిని పామర్రు బందరు రోడ్డులోని మార్కెట్ యార్డ్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. వీరు వద్ద నుండి 3,600 నగదుతో పాటు చల్లపల్లిలో దొంగతనం చేసిన ఒక మోటార్ సైకిల్ను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరు ముగ్గురూ కలిసి చల్లపల్లి, రేపల్లె, నగరం, బట్టిప్రోలు తదితర ప్రాంతాలలో బైక్ లు దొంగతనం చేస్తున్నారన్నారు. ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ , రైటర్ శివయ్య, షరీఫ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ బస్టాండ్ సెంటర్లో ఎస్సై పి శిరీష శనివారం సాయంత్రం తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేసి డ్రైవింగ్ చేస్తున్న మైనర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. పాఠశా లలో చదువుతున్న విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడిపినప్పుడు ప్రమాదాలు పాలైతే తల్లిదండ్రులు బాధపడే పరిస్థి తులు ఏర్పడతాయని కౌన్సిలింగ్ ఇచ్చి భవిష్యత్తులో ఇలాంటి చర్య లు పునరావృత్తం అయితే వాహనాల యజమానులపై తగు చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే హెల్మెట్ లేని ప్రయా ణంపై కూడా ఆమె వాహనదారులకు జరిమానా విధించారు.

సహకార సంఘ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-మొవ్వ : మండలంలో సహకార ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై ఆయా పిఎసిఎస్‌లో వాల్‌పోస్టర్స్ ఆవిష్కరించి నిరసన తెలిపారు. మండలంలో కాజ ,కోసూరు, మొవ్వ, మొవ్వపాలెం, కూచిపూడి, చినముత్తేవి, అవురుపూడి, మంత్రి పాలెం గ్రామాల పరిధిలో అన్ని పిఎసిఎస్‌లో ఉద్యోగులు నిరసన తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 6 నుండి 5 జనవరి 2026 వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక జేఏసీ మొవ్వ మండల నాయకులు పింగళి వెంకటరమణ, జొన్నలగడ్డ సత్యనారాయణ తెలిపారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** సహకార సంఘాల ఉద్యోగుల దీర్ఘకాళిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ మహమ్మద్ కరీముల్లా పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల యూనియన్ల ఐక్యవేదిక పిలుపుమేరకు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలకు సిఐటియు మద్దతు తెలిపారు. సోమవారం చల్లపల్లి మండలం మేకావారిపాలెం పిఏసిఎస్ సీఈవో కొండూరు శ్రీనివాసరావు, గుమస్తా పెనుమూడి శ్రీనివాసరావులను కలిసి కలిసి మద్దతు ప్రకటించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : అనుభవం కలిగిన అధ్యాపకులచే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కొరకు స్టడీ మెటీరియల్ రూపొందించి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందజేశామని డాక్టర్ జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు కే విశ్వమోహన్ తెలిపారు. శనివారం ఉయ్యూరు జిల్లా పరిషత్ పాఠశాలలో జ్యోతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ను పదవ తరగతి పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులందరికీ పంపిణీ చేశారు. అనుభవజ్ఞులైన యూటీఎఫ్ ఉపాధ్యాయులచే ప్రశ్నపత్రాలను తయారు చేశామని విశ్వమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు మనోహర్ రావు, పివి రమణ, ట్రస్ట్ సభ్యులు శివ నాగేంద్రం, ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ :** అనుభవజ్ఞులైన యుటిఎఫ్ ఉపాధ్యాయులుచే ముద్రించిన 10వ తరగతి స్టడీ మెటీరియల్‌ను పెదసనగల్లు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ,తరగతి చదువుతున్న 43 మంది విద్యార్థినీ, విద్యార్థులకు యుటిఎఫ్ మొవ్వ మండలశాఖ గౌరవ అధ్యక్షులు కె.బ్రహ్మం ఉచితంగా శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మొవ్వ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యం రవీంద్రబాబు, యం.రత్నగిరిరావు, కోశాధికారి కె.శివనాగరాజు, మండల కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, రమణ, గోవిందరాజులు, పి.బి.శ్రీనివాస్, మురళి పాల్గొన్నారు.

ఉయ్యూరులో...

మొవ్వలో...

స్ఫూర్తి ప్రదాత... అంబేద్కర్

విజయవాడ : స్ఫూర్తి ప్రధాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని, మహనీయులు చూపి మార్గంలో నడుస్తూ రాష్ట్ర, దేశాభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని, సమున్న రాజ్యాంగం చూపిన బాటలో నడిచి స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. **కంచికచర్ల :** ఆంబేద్కర్ వర్ధంతిని బిఎస్‌పి ఆధ్వర్యంలో శనివారం కంచికచర్లలో నిర్వహించారు. స్థానిక చెవిటికల్లు రోడ్డు సెంటర్, అంబేద్కర్ భవనం వద్ద గల అంబేద్కర్ విగ్రహాలకు బిఎస్‌పి ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్ పూలమాల వేసి నివాళులర్పించారు. **మైలవరం :** అంబేద్కర్ 69వ వర్ధంతిని మైలవరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తొలుత అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్ విగ్రహాలకు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. **విజయవాడ సిటీ :** తెలుగుదేశం పార్టీ 46వ, 47వ డివిజన్ల అధ్యక్షులు పోతినేడి లోకేష్, నాగోతి రామారావు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుర్రం కొండ, షేక్ కాజా రహమతుల్లా పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీలు ధనాల శ్రీనివాస్, కట్ట సాంబయ్య పాల్గొన్నారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఫ్యాక్టరీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, పాల్గొన్నారు. **జగ్గయ్యపేట:** అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని సత్యనారాయణపురంలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని రైతు బజారు సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జగ్గయ్యపేట నియోజకవర్గ జనసేన నాయకులు నివాళు లర్పించారు. జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ, మున్సిపల్ కౌన్సిలర్ కొలగాని రాము, జనసేన నాయకులు ఈమని కిషోర్ కుమార్, ఆవాల భవాని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం:** గంపలగూడెం-తోట మూలలో ఉన్న విగ్రహాల సెంటర్లో ఉన్న అంబేద్కర్, జగ్జీవన్ రామ్‌ల విగ్రహాలకు టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకూరి రాజేశ్వరరావు, రేగళ్ల వీరారెడ్డి, మానికొండ రామకృష్ణ, బూరుగు నారాయణ, పాల్గొన్నారు. స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎడ్లపల్లి రామకృష్ణ పాల్గొని అంబేద్కర్‌కు నివాళు లర్పించారు. **తిరువూరు :** తిరువూరులోని బోసుబొమ్మ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికెట్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ నివాళులు అర్పించారు. కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు పల్లెపాటి శ్రీనివాసరావు, గాజులమాలపల్లిలో అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

విజయవాడ 46వ డివిజన్‌లో అంబేద్కర్‌ను నివాళి

తిరువూరులో..

పారిశుధ్య కార్మికులకు సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ నగరంలోని ఎనిమిదోవ డివిజన్‌లో అంబేద్కర్ వర్ధంతిని వినూత్నంగా నిర్వహించారు. పారిశుద్ధ కార్మికులతో కలిసి ప్రముఖ పారిశ్రామికవేత్త సునీల్ ఇస్కా సౌజన్యంతో మాటామంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ ఇస్కా మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారని, అందుకు కృతజ్ఞతగా వారిని సత్కరించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సచివాలయం సెక్షన్ ఆఫీసర్ అరవింద్, మహిళా ప్రముక్ మాధవి, సహ ప్రాంత యువ ప్రముక్ మారుతి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణకు అపూర్వ స్పందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ పద్ధతిలో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి పేదలను వైద్య విద్యకు దూరం చేస్తోందని వైసిపి జగ్గయ్యపేట నియోజక వర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు విమర్శించారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందన్నారు. కోటి సంతకాల సేకరణ నియోజకవర్గంలో ప్రజా ఉద్యమలా జరిగిందని తెలిపారు. ఈ నెల 10న అసెంబ్లీ నియోజకవర్గాలు, 13న జిల్లా స్థాయిలో, 16న కేంద్ర కార్యాలయం నుంచి కోటి సంతకాల కరపత్రాలను గవర్నర్‌కు వైఎస్ జగన్ అందజేస్తారని పేర్కొన్నారు.

భవానీ దీక్ష విరమణ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి- విజయవాడ సిటీ: భవానీ దీక్షా విరమణలు ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు విజయవాడ దుర్గగుడిలో కొనసాగనున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, దుర్గగుడి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో సీనా నాయక్‌తో కలిసి ఇంద్రకీలాద్రితోపాటు కొండ దిగువున దీక్ష విరమణ కోసం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు 20 లక్ష మంది యాత్రికులు అమ్మవారిని దర్శించుకున్నారని తెలిపారు. దసరా ఉత్సవాలను విజయవంతం చేసిన తరహాలో అన్ని శాఖల అధికారులు భవానీ దీక్ష విరమణ ఉత్సవాలను జయప్రదం చేయనున్నట్లు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ



ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి (ఎమ్‌హెచ్ పీఎస్) విజయ వాడ మొగల్‌రాజ పురం రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించింది. ఎమ్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ చైర్మన్ మహ్మద్ ఫరూఖ్ షుబ్లీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్సీ టీడీ జనార్ధన్ పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఫరూఖ్ షుబ్లీ మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహం రాజ్యాంగ విలువల రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. సమతా సైనిక్ దళ్ నాయకుడు పిల్లి సురేంద్రబాబు మాట్లాడుతూ.. అంబేద్కర్ చూపిన దారిలో రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి ఉషా రాణి, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం జరిగేలా కృషి : ఎమ్మెల్యే సుజనా

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : సర్వం కోల్పోయిన 42 ప్లాట్ల బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే సుజనా చౌదని తెలిపారు. జోజి నగర్ 42 ప్లాట్ల బాధితులతో కలిసి ఎమ్మెల్యే సుజనా చౌదరి శనివారం భవానీపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 ప్లాట్ల యజమానులు, ఆ స్థలాలలో భవన నిర్మాణాలు చేపట్టిన బాధిత కుటుంబాలకు తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదంపై మానవతా దృక్పధంతో స్పందిస్తున్నానని తెలిపారు. సొసైటీ సభ్యులు కూడా ముందుకు వస్తే ఇరు వర్గాలతో సామరస్య పూర్వక వాతావరణంలో చర్చించే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ వివాదం కొలిక్కి వచ్చేలా బాధితులు న్యాయవాదులతో కలిపి ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటుకు ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. వైసిపి నేతలు వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం సరికాదన్నారు. ఇదే క్రమంలో శ్రీ లక్ష్మి రామ కో ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ వ్యవహారంపై కూడా విచారణ చేయాలని తెలిపారు. సమావేశంలో 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరం మాధురి లావణ్య, కూటమి నేతలు పాల్గొన్నారు.

డిజిటల్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : డిజిటల్ అరెస్టుల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ వెంకట జ్యోతిర్మయి సూచించారు. బెంజ్ సర్కిల్ సమీపంలోని ఒక కళ్యాణ మండపంలో జరిగిన ఆసరా ఏడవ జాతీయ సమ్మిట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధునిక యుగంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా డిజిటల్ అరెస్టుల పేరుతో మోసాలు జరుగుతున్నప్పటికీ డిజిటల్ అరెస్టులు అనే వ్యవస్థ లేదని, ఇటువంటి వలలో ప్రజలు చిక్కుకోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సుప్రీంకోర్టు న్యాయవాది, అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్‌నెస్ ప్రతినిధి హబీబ్ సుల్తాన్ మాట్లాడుతూ వినియోగదారులకు న్యాయం చేయడానికే తమ సంస్థ పనిచేస్తోందని, కోర్టుల్లో వారి తరపున కేసులు వేసి న్యాయ సహాయం అందిస్తున్నామని తెలిపారు.

సహకార సంఘం ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - తిరువూరు : రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల యూనియన్ల ఐక్య వేదిక (జెఏసి) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన తిరువూరు మండలం శనివారం విజయవంతంగా జరిగింది. మండలంలోని లక్ష్మీపురం, చింతలపాడు, టేకులపల్లి, మల్లెల, నడిమి తిరువూరు, రాజుగూడెం, మునకుళ్ళ, ముస్తికుంట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగస్తులు నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరైనట్లు జెఏసి జిల్లా నాయకులు బొల్లినేని రఘురాం తెలిపారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న 23 మందికి సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శనివారం పంపిణీ చేశారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన పలువురు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఎమ్మెల్యే సిఫారస్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో మంజూరైన మొత్తం రూ.17,80,793 విలువైన సిఎం సహాయనిధి చెక్కులను మండలంలోని 23 మంది లబ్ధిదారులకు పెనుగంచిప్రోలు గ్రామంలోని పాత సినిమా హాల్ సెంటర్‌లోని ఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ స్వయంగా అందజేశారు.

ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మారుతి వాహనాల ఛార్జింగ్ గురించి ప్రజలకు అవగాహన కోసం 13 ఛార్జ్ పాయింట్ ఆపరేటర్స్, అగ్రిగేటర్స్ మధ్య ఒప్పందం ఉందని మారుతి సుజుకీ, మార్కెటింగ్ అండ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. నగరంలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. "ఇవి ఛార్జింగ్ సమస్యలు పరిష్కరించడానికి, కస్టమర్‌కు ఆత్మవిశ్వాసం పెంచడానికి పూర్తి సంసిద్ధతతో తాము ఎలక్ట్రిక్ ప్రయాణం విభాగంలోకి ప్రవేశించిన కారణంగా చారిత్రకమైన చర్య తీసుకుంటున్నామని తెలిపారు. సేల్స్, సర్వీస్ నెట్‌వర్క్‌లో 2 వేల మారుతి సుజుకీ ప్రత్యేకమైన ఛార్జింగ్ పాయింట్లు దృఢమైన నెట్వర్క్‌ను స్థాపించామన్నారు. 2030 నాటికి ఒక లక్షకుపైగా ఛార్జింగ్ పాయింట్ల నెట్‌వర్క్‌ను ప్రారంభించడమే తమ లక్ష్యమని వెల్లడించారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలంలోని మునుకుళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు యుటిఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా శనివారం యుటిఎఫ్ నాయకులు అందజేశారు. ఈ స్టడీ మెటీరియల్‌ను ఉపయోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని యుటిఎఫ్ నాయకురాలు ఇవి భరత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జెక్కేపల్లి మురళీకృష్ణ, గుమ్మడిదల రామకృష్ణ, నాగరత్నం, కృష్ణారావు, వేణి కృష్ణమ్మ, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఆవరణలో శనివారం ఆధార్ నమోదు కేంద్రం కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ సాదిక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ వరకు ఆధార్ సేవలు అందించబడతాయన్నారు. ప్రజలు ఎవరైనా ఈ సేవలు పొందవచ్చని తెలిపారు. ఆధార్ అప్డేట్, ఫోటో అప్డేట్, ఫోన్ నెంబర్ లింక్, కొత్త ఆధార్, పుట్టిన సంవత్సరం, పేరు కరెక్షన్, అడ్రస్ అప్డేట్ తదితర సేవలు అందించబడతాయని తెలిపారు. వివరాలకు సెల్ 9885030355ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆధార్ నమోదు కేంద్రం సూపర్ వైజర్లు ఎస్.రాధాకృష్ణ, బి. భాను ప్రకాష్, అధ్యాపకులు మస్తాన్ వలి, నాగులమీర, పాల్గొన్నారు.

గన్నవరం ఎపిఎన్‌జిఓస్ అసోసియేషన్ ఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరం ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన నామినేషన్ ప్రక్రియలో ఒకే ప్యానల్ నామినేషన్ దాఖలు చేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారులు నగేష్ బాబు, రాము, సునీల్ కుమార్‌లు వివరించారు. గన్నవరం తాలూకా యూనిట్ అధ్యక్షులుగా వి సాంబశివరావు (మెడికల్ అండ్ హెల్త్) కార్యదర్శిగా కే సంపత్ కుమార్ (పంచాయతీ రాజ్) కోశాధికారిగా డి శ్రీనివాసరావు (మెడికల్ అండ్ హెల్త్) అసోసియేట్ ప్రెసిడెంట్ గా సివిఎల్ ప్రసాద్ (పంచాయతీరాజ్) వైస్ ప్రెసిడెంట్ లు గా జి చంద్రశేఖర రావు (మెడికల్ అండ్ హెల్త్) ఏ సునీల్ కుమార్ (రెవిన్యూ) ఎస్ శ్రీనివాసు (పశు సంవర్ధక శాఖ) జాయింట్ సెక్రటరీగా సిహెచ్ నాగ పద్మావతి (స్త్రీ శిశు సంక్షేమ శాఖ) జాయింట్ సెక్రట రీలుగా వివి కృష్ణమోహన్ (పాలిటెక్నిక్) కే పోతురాజు (స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్) జి శ్రీనివాస్ (సాంఘిక సంక్షేమ శాఖ)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరికి ఎన్జీవోస్ నాయకులు జి రత్నబాబు, కే వెంకటేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, డి రాంబాబు, శోభన్ బాబు, రవి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కూటమి ప్రభుత్వం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.శనివారం నియోజ కవర్గ కార్యాలయంలో ప్రజా దర్బార్-ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. నగర కార్పొరేటర్ అనిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితం నాశనం

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లిలోని సెయింట్ జాన్స్ స్కూల్‌లో మత్తుమందులు, నార్కోటిక్స్ మందులు దుర్వినియోగాల గురించి విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఈగల్ టీం సభ్యులు మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలు వాడటం వలన శరీరంలో జరిగే మార్పుల గురించి, ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. ఎక్కడైన మాదకద్రవ్యాల గురించి సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కాల్ చేసి తెలియజేయా లన్నారు. కృష్ణా డిస్ట్రిక్ట్ ఈగల్ టీం కె బాలకృష్ణమూర్తి, ఆకర్ష ఫౌండేషన్ వై జ్యోతి కృష్ణ, బంటుమిల్లి మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, సెయింట్ జాన్స్ డైరెక్టర్ ఝాన్సీ సాబ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

కృష్ణాతరంగ్ ఛాంప్ సిద్ధార్థ కళాశాల

రన్నరప్‌గా నలందా కాలేజ్

చాంపియన్ సిద్ధార్థ కళాశాల

రన్నరప్ నిర్మలా కళాశాల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా విశ్వవిద్యా లయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కృష్ణా తరంగ్ 2025 ఓవరాల్ ఛాంపియన్ గా విజయవాడ పిబి సిద్ధార్థ కాలేజ్ గెలుచుకుంది. రన్నరప్‌గా విజయవాడ నలందా కాలేజ్ నిలిచింది. గత మూడు రోజులుగా స్థానిక కృష్ణా విశ్వవిద్యాలయం ప్రాంగణం లో నాలుగు విభాగాలకు సంబంధించి ఇరవై ఎనిమిది కేటగిరీలలో పోటీలు నిర్వహించగా శనివారం ముగింపు కార్యక్రమం జరిగింది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విశిష్ట అతిథి గా సామాజిక వేత్త, బీజేపి అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ పాల్గొన్నారు. కృష్ణా తరంగ్ 2025 పోటీల విజేతలకు అతిథుల చేతుల మీదుగా షీల్డ్ లో, ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు, పుదుచ్చేరి విశ్వవిద్యాలయం ఆచార్యులు, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆర్. విశ్వనాథన్, రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, కృష్ణాతరంగ్ కన్వీనర్ ఆచార్య దిలీప్, పలువురు ఆచార్యులు, బోధనేతర సిబ్బంది, జిల్లా నలుమూలల నుండి వచ్చిన విద్యార్థుల కోలాహలం మధ్య కార్యక్రమం సందడిగా జరిగింది.

స్టడీమెటీరియల్ పంపిణీ అభినందనీయం : డిఎస్‌పి

మెటీరియల్ అందిస్తున్న డిఎస్‌పి

ప్రజాశక్తి - గుడివాడ : ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలు సాధించవచ్చునని గుడివాడ డియస్‌పి దీరజ్‌వినీల్ అన్నారు. శనివారం స్థానిక ఏజెకె ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు బండి గోవర్ధనరావు ఆధ్వ ర్యంలో మున్సిపల్, ఎయిడెడ్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ,ఎస్టీ బాలబాలికలకు ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను 2టౌన్ సిఐ హరిష్‌తో కలసి డియస్‌పి దీరజ్‌వినీల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను పట్టించుకోని ఈ రోజులలో బండి గోవర్ధనరావు తన తండ్రి బండి కృష్ణ మూర్తి జ్ఞాపకార్థం 250 మంది విద్యార్థులకు స్టడి మెటిరి యల్ అందించడం అభినందనీయమని అన్నారు. బండి గోవర్ధనరావును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ ఎం.ప్రాన్సిస్, డి.శ్యామ్‌ప్రసాద్, కె.మహేష్, ఆర్.రాజు, పాఠశాల హెచ్‌ఎం డి.నరేంద్రబాబు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఆరోగ్యకర జీవనం కోసం సామాజిక బాధ్యతగా ప్రతిఒక్కరూ వారానికి ఒక రోజైనా సైకిల్ వాడి వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం నివారించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయం నుండి సిబ్బంది తో కలిసి సైకిల్ పై కలెక్టరేటుకు చేరుకుని అందరిలో స్ఫూర్తినింపారు. కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కార్యాలయాల సిబ్బంది తో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ నేతృత్వంలో అందరూ కలెక్టరేట్ లోని చెత్తాచెదారాలను, పిచ్చి మొక్కలను తొలగించి ట్రాక్టర్లకు ఎక్కించారు. తొలుత జిల్లా కలెక్టర్ అందరిచేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇందులో భాగంగానే కలెక్టరేట్లో ప్రతి శనివారం జిల్లా అధికారులు, సిబ్బంది ఎవరు కూడా మోటారు వాహనాలు వేసుకొని రాకూడదని స్పష్టంగా చెప్పామ న్నారు. కాలినడకన గాని లేదా సైకిల్ పైన గాని కార్యాల యాలకు రావాలని సూచించామన్నారు. ఇదేవిధంగా ప్రజలందరూ కూడా వారానికి ఒకసారి సైకిల్ ను వినియోగించి వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యం నివారణకు తోడ్పడాలన్నారు. డిఆర్‌ఓ చంద్రశేఖర రావు, డీఈవో పివీజే రామారావు, బీసీ సంక్షేమ అధికారి రమేష్, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి యమ్.వెంకటేశ్వర ప్రసాద్, మునిసిపల్ సహాయ కమిషనర్ గోపాలరావు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని మచిలీపట్నం బుట్టాయిపేట జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో శనివారం కృష్ణాజిల్లా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గోడ పత్రికలు ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంగత రమాదేవి మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిత్యం ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తోం దన్నారు. కార్మిక హక్కులు, సంక్షేమంతో పాటు ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ కోసం ఐక్య పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. స్కీం వర్కర్స్ ఇతర అసంఘటిత రంగాల కార్మికుల ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసమే విశాఖపట్నంలో జరగబోయే మహాసభలను ఉద్యోగ కార్మిక సంఘాలన్నీ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ప్రాజెక్ట్ అధ్యక్షులు కార్యదర్శి కడవకొల్లు లక్ష్మీ, సిహెచ్ నాంచారమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, సిఐటియు నాయకులు సుబ్రహ్మణ్యం జయరావు పోలినాయుడు నాగయ్య పాల్గొన్నారు

వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండలం ఈడుపుగల్లు గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మండలంలోని స్థానిక సమస్యలు పరిష్కారం కోరుతూ సిపిఎం కంకిపాడు మండల కార్యదర్శి టి నరేష్, మండల కమిటీ సభ్యులు వి శివశంకరరావులు ఎంఎల్‌ఎ బోడేప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ముఖ్యంగా మండలంలో ఉప్పులూరు నుండి ఈడుపుగల్లు రోడ్డు, అలాగే గోసాల మద్దూరు ప్రధాన రహదారి, కోమటిగుంట తెన్నేరు అలాగే వేల్పూరు ఉప్పులూరు ఈ ప్రధాన రహదారులు ఎంతో అధ్వాన్నంగా ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరారు. దానితోపాటు తుపాను వల్ల నష్టపోయిన రైతు లను ధాన్యంలో తేమ శాతంతో సంబంధం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలని, అలాగే కంకిపాడు మండల కేంద్రంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

సెమీక్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-ఉంగుటూరు (బాపులపాడు) : బాపుల పాడు మండలం వీరవల్లి కృష్ణా మిల్క్ యూనియన్ కామధేను ప్లాంట్‌లో శనివారం కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబులు సంస్థ సిబ్బందితో కలసి సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మానవ జీవితానికి ఏసు ప్రభు జీవితం అనుసరణీయం అని, ఆయన బోధనలు, సూచనలు ఆచరించడమే క్రిస్మస్ పండుగ ద్వారా మనం నేర్చుకోవాలన్నారు. ఈ పండుగ ద్వారా పాడి రైతులకు, వినియోగదారులకు, సమితి సిబ్బందికి సుఖ సంతోషాలు, ప్రశాంతత కలగజేయాలని కోరారు.

అంబేద్కర్‌కు ప్రజాసంఘాల నివాళి

బంటుమిల్లిలో...

బందరులో దుప్పట్లు అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి కేంద్ర ప్రభుత్వ విధానాలతో నేడు ముప్పు ఏర్పడిందని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి చీకటి రాజేష్ ఆందోళన చేశారు. శనివారం మచిలీపట్నం మగ్గాల కాలనీలో పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు కొడాలి శర్మ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు టి చంద్రపాల్, కల్లు వసంతరావులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రుద్రవరం గ్రామంలో జై భీమ్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు, చిన్నారులకు బహుమతులు అందజేశారు. ప్రతి సంవత్సరం గ్రామ జై భీమ్ కమిటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్ లేకుండా చేయడానికి అన్ని రంగాలను ప్రైవేటుపరం చేయడానికి కుట్ర జరుగుతుందన్నారు. జై భీమ్ రుద్రవరం కమిటీ అధ్యక్షులు ఎన్.సురేష్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు పోవాలని డాక్టర్ అంబేద్కర్ కృషి చేశారని, ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లడమే మన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మచిలీపట్నం అధ్యక్షులు మిర్యాల ఆనంద్ బెనర్జీ, కమిటీ సభ్యులు శరత్, జై భీమ్ రుద్రవరం కమిటీ నాయకులు గుమ్మడి కిరణ్, ఇతర సభ్యులు పాల్గొని నివాళులర్పించారు.ప్రజాశక్తి-బంటుమిల్లి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి బంటు మిల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్‌లో రైతు సంఘం మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్ అధ్యక్షతన జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రప టాన్ని బంటుమిల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఆకునూరి శ్యామ్ సోన్ ఆవిష్కరించారు. అనంతరం శ్యామ్ సోన్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఎంతో గొప్పదని ఈ రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని ఆయన కోరారు. సిఐటియు నాయకులు మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ లౌకిక రాజ్యాంగం మనం కాపాడుకోకపోతే మత రాజ్యాంగం వచ్చే ప్రమాదం ఉందని ఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉందని ఆయన అన్నారు. జై భీమ్ సంఘం నాయకులు టీ మోహన్ రావు, వత్తిదారుల సంఘం కొల్లాటి శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వరరావు, మత్స్యకారుల సంఘం నాయకులు బొడ్డు నాగరాజు, సిఐటియు నాయకులు వంగల రాజు, వృత్తిదా రుల సంఘం నాయకులు పొదిలి వెంకన్న పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

• కొండపల్లి మున్సిపల్ చైర్మన్

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు శనివారం స్థానిక నాయకులతో కలిసి 1వ వార్డులో పర్యటించారు. శాంతినగర్, ఇందిరమ్మ కాలనీ, గాంధీ నగర్, మోహన్ రావులో పర్యటించి స్థానికుల

సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం, ఎబిఎం పేట స్మశాన వాటికను పరిశీలించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ ఇకపై ప్రతి రోజూ రెండు వార్డుల్లో పర్యటించి అక్కడి సమస్యను తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరిమికొండ బాలాజీ, చల్లా వెంకట్రావు,కొత్తపల్లి ప్రకాష్,తొమ్మంద్రు డేవిడ్,బుస్సా నాని,జుస్సా రామకష్ణ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : స్థానిక శ్రీ నారాయణ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. యుటిఎఫ్ సౌజన్యంతో ఎంఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ముప్పిడి నాగేశ్వరరెడ్డి స్టడీ మెటీరియల్ అందజేశారు. మంచిగా చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కె కోటిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఉయ్యూరు రాధా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు చాట్ల విజయకుమార్ ఆధ్వర్యంలో వడియారాజులు (వడ్డెర) సంఘం మండల గౌరవ అధ్యక్షులు డి లక్ష్మీపతి ద్వారా వేముల వెంకట్రావు సాయంతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అంతకు ముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్ ఇమ్మానుయేలు, సుష్మా షారోను పాల్గొన్నారు.

బాలల చట్టాలపై సదస్సు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో శనివారం సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న బాల్య వివాహాలు, లింగ వివక్ష, హింస, వేధింపులను, పోక్సో

చట్టంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జి సత్యవతి, ఎన్టీఆర్ జిల్లా రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో బాలికలపై జరుగుతున్న దాడులను అడ్డుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవడం, అప్రమత్తంగా ఉండటం, ఆపదలో స్పందించాల్సిన తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది ఏసిడిపిఓ బి సరలా, డిసిపిఓ రాజేశ్వరరావు, వాసవ్య మహిళా మండలి లత, వసంత, కుమారి, మెప్మా అధ్యక్షురాలు షేక్ నజిమూన్ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతమ్మ దేవస్థానం ఇఒగా మహేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి- పెనుగంచిప్రోలు : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ దేవస్థానం ఇఒగా బి మహేశ్వర్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆలయ ఇఒగా పనిచేసిన బిహెచ్‌విఎస్ఎన్ కిషోర్ కుమార్ దీర్ఘకాలిక సెలవులపై వెళ్లడంతో ఆయన స్థానంలో దేవాదాయ శాఖ కార్యాలయంలో డిసిగా పనిచేస్తున్న మహేశ్వర్‌రెడ్డి పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఇఎల్ రమా, ఏఈఓ జంగం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ధాన్యంలో తేమ శాతంతో సంబంధం లేకుండా రైతుల వద్ద ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యం.మాధవరెడ్డి డిమాండ్ చేశారు. రెడ్డిగూడెంలోని అమర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెడ్డిగూడెం మండలంలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయని, మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా రైతులు ధాన్యం పచ్చిగా ఉండగానే వరికోత మిషన్లుతో కోసి ఆరబెట్టుకుంటున్న పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఆందోళనతో రైతులు ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకు విక్రయిస్తున్నారని తెలిపారు. ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేసే ధాన్యాన్ని మిల్లర్లకే అమ్ముతారనీ.. వారికి రాని నష్టం ప్రభుత్వానికి ఎలా వస్తుందో తెలపాలని డిమాండ్ చేశారు. తేమ శాతం నిబంధన లేకుండా ప్రభుత్వమే

ధాన్యం కొనుగోలు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గోగులమూడి అప్పిరెడ్డి, కష్ణారెడ్డి, ఉయ్యూరు కష్ణారెడ్డి, గంద్ర వెంకటరెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్ల మండలం మోగులూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం మెగా పేరెంట్స్ డే నిర్వహించారు. పాఠశాలలో బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ లక్ష్మి భార్గవి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆడపిల్లకు బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే అనర్ధాల గురించి తల్లి దండ్రులకు అవగాహనా కల్పించారు. అనంతరం బాల్య వివాహాలు చేయమని తల్లిదండ్రులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుడిపూడి గాయత్రికి శ్రీ నారాయణ ఇంగ్లీషు మీడియం హైస్కూల్

విద్యార్థులు, యాజమాన్యం, స్టాఫ్ సహకారంతో రూ.2,50,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మొత్తాన్ని ఎంఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ముప్పిడి నాగేశ్వరరెడ్డి చేతుల మీదుగా గాయత్రి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమీ ఎఓ కళ్యాణ్, కరస్పాండెంట్ కె కోటిరెడ్డి, ప్రిన్సిపాల్ ఉయ్యూరు రాధాకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కోటి సంతకాలతో కనువిప్పు కావాలి : వైసిపి

ప్రజాశక్తి-కంచికచర్ల : మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమంతో ప్రభుత్వానికి కనువిప్పు కావాలని వైసిపి నందిగామ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా శనివారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ముందుగా వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వైద్యం, వైద్య విద్య అందాలంటే ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మెడికల్ కళాశాలు నిర్వహించాలని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం తీసుకొచ్చిన పిపిపి విధానం వల్ల భవిష్యత్తులో ఉచిత వైద్యం దూరమవుతుందన్నారు.

భవిష్యత్తు తరాల కోసమే కోటి సంతకాల ఉద్యమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు వేమా సురేష్ బాబు, రాష్ట్ర వైసిపి జాయింట్ సెక్రటరీ కాలువ వాసుదేవరావు, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు కాలవ పెద్ద బాబు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-మైలవరం : స్క్రబ్ టైపస్ వ్యాధి ప్రబలుతున్న దృష్ట్యా అధికారులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపిడిఒ అనురాధ సూచించారు. స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ప్రసన్న రాణి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని పంచాయతీల్లోని సెక్రటరీలు పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని, స్క్రబ్ టైపస్ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆదివారం కూడా అందరూ విధుల్లోకి రావాలని సూచించారు. ఎవరైనా మరుగుదొడ్లు

కట్టుకోవాలంటే మంజూరు చేస్తామని, అవసరమైన వారు తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబ్దుల్ దరియా, ఎఎంసి చైర్మన్ కె.నవ్య శ్రీ, స్థానిక ప్రజాప్రతితులు అధికారులు పాల్గొన్నారు.

షాపులకు వేలం పాట

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంకు సంబంధించిన కొండ కింద గల 12 షాపులకు శనివారం దేవాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల మండల చైర్మన్ కే రవీంద్ర భరద్వాజ్ సమక్షంలో బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. మొత్తం 12 షాపుల్లో 8 షాపులకుగాను రూ.12,73,000 ఆదాయం చేకూరింది. మిగిలిన నాలుగు షాపులకు ఎవరు ముందుకు రానందున వాయిదా వేయడం జరిగినదని ఆలయ సహాయ కమిషనర్, కార్య నిర్వహణాధికారి సాంబశివరావు తెలిపారు.

మంత్రి ఆనంను కలిసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ

సందర్భంగా జగ్గయ్య పేట నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని 19 దేవాలయాలకు ధూపదీప నైవేద్యాల కోసం అనుమతులు, టెంపుల్ టూరిజం, ప్రసాదం స్కీమ్ ద్వారా ప్రధాన దేవాలయాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ నెల 13న వేదాద్రి గుడి ఘాట్ రోడ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని మంత్రిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వేదాద్రి టెంపుల్ ఈవో కానూరు సురేష్ బాబు, కెసిపి సిమెంట్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

కంప చెట్లు తొలగింపు

ప్రజాశక్తి-వత్సవాయి : వత్సవాయి మండలం మాచినేనిపాలెంలోని స్మశాన వాటిక కంపచెట్లతో నిండిపోయి ఉంది. అంత్యక్రియల సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, సర్పంచ్ భర్త కర్నాటి నారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు కాకాని భూషణం ఆధ్వర్యంలో స్మశాన వాటికలో పెరిగిన కంపచెట్లను జెసిబి సాయంతో శనివారం తొలగించారు. వెంటనే స్పందించిన గ్రామ పంచాయతీ అధికారులకు, సర్పంచ్‌కు ఎస్‌సి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు పల్లికంటి హనుమంతరావు, కాకాని వెంకటరత్నం, పల్లికంటి పుల్లయ్య పాల్గొన్నారు.

కట్టలేరు వంతెనకు అంబేద్కర్ పేరు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గంపలగూడెం: గంపలగూడెం -కట్టలేరు వంతెన నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటామని తిరువూరు ఎమ్మెల్యే కె.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం గంపలగూడెంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. వంతెన నిర్మాణం చేపట్టి, దానికి అంబేద్కర్ పేరు పెడతామని వివరించారు. కూటమి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగాపేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తుందని తెలిపారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - తిరువూరు : వాతావరణంలో కాలుష్య నియంత్రణకు విస్తృతంగా మొక్కలు నాటాలని వ్యవసాయ శాఖ తిరువూరు సహాయ సంచాలకులు ఎవిఎస్. రంగారావు సూచించారు. శనివారం తిరువూరులో శ్రీవసుధ వెల్ఫేర్ సొసైటీ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా వ్యవసాయ శాఖ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. వాతావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల సకాలంలో వర్షాలు కురవకపోవడం, అధిక వర్షాలు పడటంతో వ్యవసాయ రంగం దెబ్బతిందని, సాగునీరు, తాగునీటి కష్టాలు తప్పట్లేదని పేర్కొన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో కనీసం ఒక మొక్క నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో తిరువూరు మండల వ్యవసాయాధికారిణి పీ పద్మ, వసుధ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ దుబ్బాకు ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

కలెక్టరేట్‌లో నివాళులర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : భారత రాజ్యాంగాన్ని ముందుచూపుతో పటిష్టంగా రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని, వారిని స్మరించు కుంటూ వారి ఆదర్శాలను పాటించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందుచూపుతో ఆ సమయంలో తన ముందుకు వచ్చిన కొన్ని అంశాల ఆధారంగా భారత రాజ్యాంగాన్ని పటిష్టం గా రూపొందిం చారన్నారు. అందుకే దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌ మత్వం నిరంతరం కొనసాగుతు న్నదన్నారు. డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కలెక్టరేట్ ఏవో రాధిక, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఎం.డి ఇమ్రాన్ మండల డిప్యూటీ ఎంపీడీవో వి. ఎలిషారావు, ఏజెయల్ నరసింహారావు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రధాన సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాన్ లింగం బెన్నీ, పెనుమాల రంగారావు, నిడుమోలు రాజు, మేకల అనిల్, దోమ తోటి గోపి, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మొవ్వ:** కూచిపూడి చెక్ పోస్ట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మండల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పూలదండలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ కొప్పుల రాజేంద్ర, బండి సహదేవుడు, చిగురుపల్లి సునీల్ గాంధీ, చెక్ పోస్ట్ సిబ్బంది కిషోర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి మండలం పెదప్రోలు చైతన్య నగరులో అంబేద్కర్ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు, అంగన్వాడీ చిన్నారులకు నోట్ బుక్స్, పలకలు, పెన్నులు అందచేశారు. గ్రామ సర్పంచ్, మాజీ ఎంపీపీ పోలిమెట్ల ఏసుబాబు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పీఏసీఎస్ చైర్మన్ పూషడపు రత్నగోపాల్, మండల కో ఆప్షన్ సభ్యులు చందన రంగారావు, జనసేన గ్రామ అధ్యక్షుడు బాచు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు :** సమసమాజ స్థాపనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కార్యకర్తలతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పామర్రు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, జిల్లా టిడిపి ప్రచార కార్యదర్శి చాట్ల పెద రమేష్, పామర్రు పంచాయతీ సభ్యుడు మంతెన రామాంజనేయులు, మండల దళిత సంఘం అధ్యక్షుడు నందిపు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు. అలాగే వైసిపి ఆధ్వర్యంలో స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంపీపీ దాసరి అశోక్ కుమార్, ఉపాధ్యక్షురాలు రమాదేవి, మండల పార్టీ కార్యదర్శి పెయ్యల రాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నత్త రవి, ఇంటేటి మోహన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలోని వైసిపి పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీతాలంకలోని అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అవనిగడ్డ జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ (లచ్చి) వైసిపి జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రేపల్లె శ్రీనివాసరావు, పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎనిమిదో వార్డు వద్ద ఉన్న అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ చిత్రపటాలకు ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు పూలదండలు వేసి నివాళులర్పించారు. **ప్రజాశక్తి -మచిలీపట్నం రూరల్ :** కృష్ణా విశ్వవిద్యాలయంలో ఉపకులపతి ఆచార్య కె రాంజీ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అధికారులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్, మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అబ్దుల్ మతీన్, పిసిసి డెలిగేట్ కోకా ఫణి భూషణ్, సయ్యద్ నూరుద్దీన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడులో స్థానిక లాకులు వద్ద అంబేద్కర్ విగ్రహంకు ఉప సర్పంచ్ రాచూరి చిరంజీవి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు సీనియర్ నేత కొండా నాగేశ్వరరా వులతో పాటు అంబేద్కర్ యూత్ సభ్యులు దార్ల బాబు, కొత్తూరు రాంబాబు, బాకీ శ్రీను పాల్గొన్నారు. అలాగే యనమలకుదురులోని టిడిపి కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్‌లు నివాళ్ళు అర్పించారు. **ప్రజాశక్తి ఘంటసాల :** బీ ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బౌద్ధ సాంప్రదాయ పద్దతులతో పరినిర్వాణ ధివాస్ ఘంటసాల మండలం దాలిపర్రు గ్రామంలో నిర్వహించారు. విద్యార్థులకు పుస్తకాలు, వృద్ధులకు దుప్పట్లు, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నూతన క్యాలెండర్ అవిష్కరణతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ద బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అద్యక్షులు మృదయ రత్న భోది (వై హరిబాబు), ఏపీ సెక్రటేరియట్ లా డిపార్ట్మెంట్ జాయింట్ శక్రటరీ వెలగపల్లి వెంకటేశ్వరరావు, కోనసీమ జిల్లా అద్యక్షులు కుశల రత్న భోది (కాశి రాంభోది) కృష్ణా జిల్లా అద్యక్షులు దోవా గోవర్ధన్, దాసి సీతారామరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో ఎమ్మెల్యేలు కాగిత కృష్ణప్రసాద్, వర్ల కుమార్‌రాజాతో కలసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఆదిమాంధ్ర సంఘం జిల్లా కార్యదర్శి చంటి, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పంతగాని సురేష్‌ల ఆధ్వర్యంలో, ఏపి ఎన్‌జివోస్ తాలుక యూనిట్ కార్యదర్శి గోగులమూడి రాజేంద్రప్రసాద్, వైసిపి ఆధ్వర్యంలో, ఎపిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల సుధాకర్‌లు పలుచోట్ల అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, మార్కెట్ యార్డు చైర్మన్ చాట్రగడ్డ రవి, ఆదిమాంధ్ర సంఘం నాయకులు మెండా కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండల పరిషత్ పాఠశాలలలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ ముళ్లపూడి సునీత పాల్గొన్నారు.

గుడివాడలో నివాళులర్పిస్తున్న ఎంఎల్‌ఎలు



కంకిపాడు మండలంలో...

త్వరలోనే మండల కమిటీల నియామకం : టిడిపి

ప్రజాశక్తి-మోపిదేవి : అవనిగడ్డ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ అంత్యంత పటిష్టంగా ఉందని అవనిగడ్డ నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామ రాజు, నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస రావులు అన్నారు. మోపిదేవిలో గడచిన రెండు రోజులుగా జరుగుతున్న పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ శనివారం సాయంత్రంతో ముగియగా అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. నియోజక వర్గంలోని ఆరు మండలాలకు సంబంధించి మండల పార్టీల నియామకానికి కసరత్తు ముగిసిందని, మండలాల వారీగా ఒక్కొక్కరిని పిలిచి అభిప్రాయాలు సేకరించామని తెలిపారు. పార్టీ గ్రామ, క్లస్టర్ కమిటీల నుంచి సేకరించిన అభిప్రాయాలను పార్టీ దృష్టికి తీసుకు వెళతామని రాబోయే కొద్ది రోజుల్లో పార్టీ మండల కమిటీలను ప్రకటిస్తుందని తెలిపారు.

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : కామరాజు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : వికలాంగుల అభివృద్ధికి, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు వి కామరాజు పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నం రైల్వే స్టేషన్ సమీపంలో శుభం కల్యాణ మండపంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కామరాజు మాట్లాడుతూ వికలాంగులు పలు సమస్యల పరిష్కార నిమిత్తం పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు అక్కడ సిబ్బంది సరిగా స్పందించడం లేదని ఫిర్యాదులు వస్తున్న దరిమిలా పోలీసు ఉన్నతాధికారి జిల్లా ఎస్పీ దృష్టికి తమ శాఖ తరపున ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తామన్నారు. ప్రభుత్వం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ సందర్భంగా ఏడు కొత్త పథకాలను ప్రకటించిందన్నారు. కైకలూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ అల్లాడ శ్రీనివాసరావు, శిరీష రిహాబిలిటేషన్ సెంటర్ వ్యవస్థాపకులు మన్నే పరమేశ్వరరావు కుమార్తె డాక్టర్ అనూష, విజువల్లి ఛాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టిపాటి రవీంద్రబాబు, మచిలీపట్నం నగర పరిధిలోని స్టార్ విద్యాసంస్థల అధినేత, మానవతా స్వఛ్ఛేద సంస్థల అధ్యక్షుడు పి శ్రీరామ్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి పచ్చిగళ్ళ భాస్కరరావు, జాతీయ వికలాంగుల హక్కుల వేదిక కార్యదర్శి హేమలత తదితరులు పాల్గొన్నారు. చదువులో ప్రతిభ కనపరుస్తున్న దివ్యాంగులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

బిసి వసతి గృహంలో నిర్మాణాలు పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు కాలేజీ బీసీ సంక్షేమ వసతి గృహంలో రూ.18లక్షల నిధులతో 8టాయిలెట్స్‌ను నిర్మిస్తున్నారు. శనివారం ఈ టాయిలెట్స్ నిర్మాణాలకు బోర్లను పోసి కాంక్రీట్‌ను వేశారు. ఈ పనులను పంచాయతీరాజ్ ఏఈ జె.నాగేశ్వరరావు పరిశీలించారు. స్వచ్ఛ భారత్ నిధులతో ఈ పనులను చేపట్టామని తెలిపారు.

వెంకట్రామయ్యకు నివాళి

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం నాగాయతిప్పలో టీడీపీ సీనియర్ నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. వెంకట్రామయ్య మతి పట్ల అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఒక ప్రకటనలో తన ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వెంకట్రామయ్య భౌతికకాయాన్ని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. టీడీపీ మండల అధ్యక్షుడు నడకుదుటి జనార్ధనరావు, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు నాగినేని శేషగిరిరావు, వేములపల్లి రవిచంద్ర, పీఏసీఎస్ చైర్మన్ బళ్ళ సీతారామ్ ప్రసాద్ తదితరులు నివాళులు అర్పించారు.

పాల సంఘాలకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : కృష్ణామిల్క్ యూనియన్ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి రెండవ విడత బోనస్‌ను చల్లపల్లి పాలశీతల కేంద్రం పరిధిలో 84 పాల సంఘాలకు రూ.38 లక్షల 1250 లను అందజేశారు. ఆగస్టు ఒకటో తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు నాలుగు నెలల కాలానికి గాను బోనస్ చెక్కులను శనివారం చల్లపల్లి పాల కేంద్రం భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయా పాల సంఘాల అధ్యక్షులకు అందించారు. కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు వేమూరి సాయి వెంకటరమణ, జిల్లా ట్రస్ట్ బోర్డు సభ్యులు గొల్ల పూర్ణమల్లికార్జునరావు, మేనేజర్ చిట్టూరి దామోదర కృష్ణగోపీనాథ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని బోనస్ లు అందించారు. మిల్క్ ప్రొక్యూర్మెంట్ అధికారి తమ్మన సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ పాలసంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు. చల్లపల్లి పాలసీతల కేంద్రానికి అత్యధికంగా పాలు సరఫరా చేసిన మొదటి స్థానంలో నిలిచిన ఘంటసాల సంఘ అధ్యక్షులు గొర్రెపాటి సురేష్ ను ప్రత్యేకంగా అభినందించారు.

హాస్టల్ భవనం పూర్తి చేయాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి మచిలీపట్నం అర్బన్ : కృష్ణా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కష్ణ తరంగాల కార్యక్రమంపై పెట్టిన దృష్టి హాస్టల్ భవనం నిర్మాణం పూర్తి చేయడంపై పెట్టి ఉంటే బాగుండేదని యూనివర్సిటీ హాస్టల్ లేని కారణంగా అడ్మిషన్లు ఫుల్ అవ్వని పరిస్థితి నెలకొందని కృష్ణాజిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సమరం పేర్కొన్నారు. శనివారం జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ క్రీడలు, పాటలు, నత్యాలు, మొదలైనవి పెట్టడం మంచిదే కానీ ఆ పేరుతో యూనివర్సిటీ నిధులను ఖర్చు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కృష్ణాతరంగాలతో పాటు విద్యార్థిని విద్యార్థులకు కావలసిన యూనివర్సిటీ హాస్టల్ భవనం కూడా త్వరితగతులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అవసరమైన నిధులను సమకూర్చే విధంగా యూనివర్సిటీ విసి, రిజిస్టర్ అధికారులు జిల్లా యంత్రాంగం దృష్టిసారించాలన్నారు. యూనివర్సిటీ హాస్టల్ ఏర్పాటు చేసిన ప్రాంగణం మొత్తం వర్షపు నీటితో మునిగిపోయి అధ్వానంగా ఉంటే దానిని బాగు చేయాలనే ఆలోచన అధికారులకు లేదని, దీనివల్ల విద్యార్థులు చాలా నష్టపోతున్నారన్నారు. హాస్టల్ భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

పనిచేసే వారికే పదవులు : పల్లా

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : తెలుగు దేశం పార్టీ పటిష్టతకు కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పదవులను కేటాయించి గుర్తిస్తున్నామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మచిలీపట్నం చెందిన 45 డివిజన్ ఇంచార్జి పివీ ఫణికుమార్‌కు రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి దక్కడంపట్ల పల్లా పై విధంగా వ్యాఖ్యానించారు. శనివారం పివీ ఫణి కుమార్ విజయవాడలో పార్టీ అధ్యక్షులను మర్యాద పూర్వ కంగా కలిసి ఘనంగా సన్మానించారు. బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపిటిసిల గౌరవ వేతనం విడుదల చేయాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు(గన్నవరం) : గన్నవరం నియోజక వర్గంలోని గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల ఎంపిడిఓలకు గత 15 నెలలు గా చెల్లించవలసిన గౌరవ వేతనం చెల్లించాలని ఎంపిటిసిల సంఘం నాయకులు, గన్నవరం ఎంపిటిసి పడమట రంగారావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలలో ఎంపీటీసీ లకు చెల్లించవలసిన గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించాలని తీర్మానం చేయించి తీర్మానం కాపీలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ కమిషనర్ లకు పంపించాలని తీర్మానం చేయించామని అన్నారు.

ధాన్యం అమ్మకానికి అష్టకష్టాలు

ధాన్యానికి కనీసం మద్దతు ధర అందిస్తామని ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటి మూటలుగా మారుతున్నాయి. ధాన్యం సేకరణలో రైస్ మిల్లర్లు దళారులు ఆడింది ఆటగా సాగుతోంది. రైస్ మిల్లర్లు దళారుల కనుసన్నల్లోనే రైతు సేవ కేంద్రాలు (ఆర్‌ఎస్‌కె)లు పని చేస్తున్నాయని, తమకు న్యాయంగా రావాల్సిన ధర దక్కడం లేదని రైతులు వాపోతున్నారు.

ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలోనే అత్యధికంగా కృష్ణాలో లక్ష 55 వేల హెక్టార్ల విస్తీర్ణంలో వరి పంట సాగైంది. అక్టోబర్‌లో వచ్చిన మొంథా తుపాను దెబ్బకు వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. తర్వాత డిసెంబర్ నాలుగో తేదీ వరకు దిత్వా తుపాను ప్రభావం కారణంగా సాధారణ పద్ధతుల్లో వరి కోతలు కోసేందుకు అవకాశం లేకుండా పోయింది. డిసెంబర్ నాలుగో తేదీ వరకు యంత్రాలతోనే వరి పంటను నూర్పిడి చేశారు. వాతావరణ మార్పుల కారణంగా ఆరబెట్టుకునే అవకాశం లేకపోవడంతో యంత్రాలతో నూర్చిన వెంటనే పచ్చి ధాన్యం మిల్లులకు తరలించారు. ఇప్పటి వరకు జిల్లాలో 273 ఆర్‌ఎస్‌కేల ద్వారా 28 వేల 832 మంది రైతులు రెండు లక్షల 36 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయించారు. ఈ క్రమంలోనే రైతు అవసరాలను ఆసరా చేసుకుని కొందరు రైస్ మిల్లర్లు, దళారులు

7 వీక్షణం

న్యాయమైన ధర అందించలేదని రైతులు వాపోతున్నారు. నాణ్యతా ప్రమాణాలు, తేమశాతం చూడకుండా 75 కిలోల బస్తా ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.1575, కామన్ రకానికి రూ.1450కు మాత్రమే ధర కొనుగోలు చేశారు. 17 తేమ శాతం ఉంటే ఏ గ్రేడ్ ధాన్యానికి బస్తాకు రూ.1792, కామన్ రకానికి రూ.1,777 చెల్లించాలి. తేమ శాతం ఎక్కువ ఉంటే అదనంగా ఉన్న ఒక్కో పాయింట్‌కు క్వింటాలు 100 కిలోల ధాన్యానికి ఒక కిలో తరుగు తీయాలి. అయితే రైతుల నిస్సహాయతను ఆసరా చేసుకుని తేమ శాతం పరిశీలించాల్సిన అవసరం లేదని చెపుతూ బస్తాకు రూ.217 నుండి రూ.327 వరకు కోత పెట్టారు. ఈ క్రమంలోనే ఒక్కో బస్తాకు రూ.100 నుండి రూ.250 వరకు నష్టపోయామని రైతులు వాపోతున్నారు. మరో పక్క మొంథా తుపానుకు నెలవాలిన వరి పొలాల్లో ధాన్యం నాణ్యత దెబ్బతింది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో దెబ్బతిన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి గతంలో ప్రభుత్వాలు నాణ్యత ప్రమాణాలు కొంత మేర సడలించడం జరిగేది. ఈ సీజన్లో ప్రభుత్వం నాణ్యత ప్రమాణాలు సడలించకపోవడంతో రంగు మారిన ధాన్యాన్ని మిల్లర్లు అడిగినంత ధరకు విక్రయించుకోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

డిఎస్ఆర్‌వి ప్రసాద్

వాలీబాల్ పోటీలో హనిమిరెడ్డి కళాశాలకు పతకం

ప్రజాశక్తి-మైలవరం : గత రెండు రోజులుగా విజయవాడలోని శాత వాహన కళాశాలలో నిర్వహించిన కృష్ణ యూనివర్సిటీ పురుషుల అంతర్ కళాశాలల వాలీబాల్ పోటీలలో స్థానిక లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మెరుగైన ప్రదర్శన ప్రదర్శించి బ్రాంజ్ మెడల్ కైవసం చేసుకున్నట్లు కళాశాల పీడీ మేజర్ మన్నే స్వామి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బ్రాంజ్ మెడల్ సాధించిన వాలీబాల్ టీంను అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది అభినందించారు.

విద్యార్థులకు మార్కులే ప్రధానం కాదు

- బెజవాడ రాజారావు స్కూల్ కరస్పాండెంట్

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : విద్యాధరపురం అరవింద వీధిలోని బెజవాడ రాజారావు స్కూల్లో శుక్రవారం మెగా పిటిఎం కార్యక్రమం విజయ వంతంగా జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ బెజవాడ రాజారావు పాఠశాల విద్యా విధానం, బట్టి విధానం లేకుండా ప్రతి తరగతిలో నోట్స్ చెప్పే విధానం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. స్కూల్ సెక్రటరీ శ్యాంప్రకాష్ విద్య కేవలం మార్కులకు పరిమితం కాకుండా విద్యార్థికి ప్రజ్ఞా వికాసం పెరిగేలా ఉండాలని తెలియజేశారు. ప్రిన్సిపల్ కె లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ బెజవాడ రాజారావు స్కూల్ ఉన్నత విలువలు, నిబద్ధతతో కూడిన క్రమశిక్షణతో నడుపుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకృతిని శాసించేది సైన్స్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : సైన్స్ ప్రకృతిపై పెత్తనం చెలాయిస్తుందని, అయితే వేదాంతం ప్రకృతిలో తాను భాగమని గ్రహించి, ప్రకృతిని గౌరవిస్తుందని ఫెడరేషన్ ఆఫ్ ఏషియన్ బయోటెక్ అసోసియేషన్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ ఎం.వి.జగన్నాథం అన్నారు. విజయవాడ పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వృక్ష, జంతు, జీవసాంకేతిక శాస్త్రాల విభాగాలు, శ్రీ చైతన్య సరస్వత్ మఠ్ అండ్ ఇన్‌స్టిట్యూట్ (పశ్చిమ బెంగాల్) ఆధ్వర్యంలో కళాశాల వెబినార్ హాలులో రెండురోజుల వేదాంత- సైన్స్ రెండో అంతర్జాతీయ సదస్సు శనివారంతో ముగిసింది. వ్యాధి వస్తే శరణాగతి ముఖ్యమా, వైద్యం ముఖ్యమా అన్న ప్రశ్న లేవనెత్తిన ఆయన తప్పనిసరిగా శరీరస్పృహ ఉండాలన్నారు. సైన్సు ఆత్మను విశ్లేషించలేదని, అంతర లోకాలకు, మనో ప్రపంచంలోకి సైన్స్ వెళ్ళలేదన్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య సరస్వత్ మఠ్ అధ్యక్షులు డాక్టర్ శ్రీల భక్తి నిష్కామ శాంత మహారాజ్ మాట్లాడుతూ జీవం పుట్టుక వెనక సైన్సుకు అందని రహస్యాలు అనేకం ఉన్నాయన్నారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య సరస్వత్ ఇనిస్టిట్యూట్ అధ్యక్షులు డాక్టర్ శ్రీల భక్తివిజ్ఞానముని మహారాజ్, ఆచార్య బలరాం సింగ్ (అమెరికా నుంచి ఆన్ లైన్ ప్రసంగం), ప్రముఖ వైద్యులు డాక్టర్ సందీప్ మిశ్రా, సర్జన్ డా. గోనుగుంట్ల శ్రీనివాసరావు, ఆచార్య దేవి ప్రసాద్ మిశ్రా (కాన్పూర్ ఐఐటి) తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ మేకా రమేశ్, డైరెక్టర్ వేమూరి బాబూరావు పాల్గొన్నారు.

నిత్యాన్నదానం పథకానికి విరాళం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు

మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ వారి దేవస్థానంలో నిత్యాన్నదానం పథకానికి విజయవాడకు చెందిన గోపర్తి ఇందిర, వారి కుమారుడు ప్రణవసాయి రూ.15116లు విరాళంగా అందజేశారు. ఆలయ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శశికపూర్ కృష్ణమోహన్‌లకు శనివారం విరాళం అందజేశారు.

'విజయ వీచిక.. అభ్యాస దీపిక' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ

చరిత్ర గతానికి అద్దం.. వర్తమానానికి పాఠం, మనం ఎంత చేసినా.. మరింత అభివృద్ధికి ఎప్పుడూ చోటు ఉంటూనే ఉంటుందని.. అందుకే దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల నిర్వహణలో ఎదురైన సవాళ్లను వినూత్నంగా ఎదుర్కొంటూ విజయ తీరాలకు చేరిన తీరు, సూచనల సమాహారంతో విజయ వీచిక పేరుతో డాక్యుమెంటును రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, దుర్గగుడి ఇఒ వికె శీనా నాయక్‌తో కలిసి శనివారం కలెక్టరేట్‌లోని శ్రీ ఏవీఎస్ రెడ్డి వీసీ హాల్‌లో విజయ వీచిక.. అభ్యాస దీపిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ శాఖల మధ్య పటిష్ట సమన్వయం, సాంకేతికతతో ఎలాంటి ఇబ్బందీ లేకుండా దసరా ఉత్సవాలను విజయవంతం చేయగలిగామని తెలిపారు. ఈ అనుభవం భవిష్యత్తు ఉత్సవాలకు రిఫరెన్స్‌గా ఉండాలనే ఉద్దేశంతోనే సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో విజయ వీచిక పేరుతో పుస్తకాన్ని వెలువరించినట్లు వివరించారు. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ.. విజయ వీచిక పుస్తకం భవిష్యత్తులో జరిగే ఉత్సవాలకు భద్రతతో పాటు వివిధ ఏర్పాట్లకు సంబంధించి సమగ్ర ప్రణాళికల రూపకల్పనకు ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఇఒ శీనా నాయక్ మాట్లాడుతూ.. భవిష్యత్తు ఉత్సవాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు ఈ విజయ వీచిక పుస్తకం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి : విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని పోలంపల్లి గ్రామ పెద్దలు శ్రీ మండేపూడి చంద్రశేఖరరావు అన్నారు. మండలంలోని పోలంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎస్ఎస్‌సి మోడల్ పేపర్లు, చిల్డ్రన్స్ డే సందర్భంగా జరిపిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖరరావు మాట్లాడుతూ రాబోయే 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.జ్యోతి, పాల్గొన్నారు.

హోంగార్డుల సేవలు అనిర్వచనీయం : సిపి

ప్రజాశక్తి-విజయవాడ : హోంగార్డ్‌ల సేవలు అనిర్వచనీయం ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వి.రాజశేఖర్‌బాబు తెలిపారు. హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం సిఎఆర్, హెడ్ క్వార్టర్స్‌లో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వి.రాజశేఖర్‌బాబుకు హోంగార్డులు గౌరవ వందనం సమర్పించి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ... విజయవాడ నగరంలో మొత్తం వెయ్యి మంది హోమ్ గార్డులు పది కేటగిరీల్లో పని చేస్తున్నారన్నారు. అత్యవసర విపత్కర పరిస్థితులు ఏర్పడినప్పుడు విధులు నిర్వహించడం, మతసామరస్యాన్ని కాపాడటం, ఆర్థిక, సామాజిక, సంక్షేమ కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం హోమ్‌గార్డుల విధుల్లో భాగమేనని అన్నారు. అలాగే విఐపిల బందోబస్తులు, పలు ఉత్సవాలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలు, నైట్ బీట్లు, డే బీట్లు, కమ్యూనికేషన్ విభాగాల్లో వీరు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. అంతరం 2026 సంవత్సరంలో పదవీకాలం పూర్తి చేసుకొని, పదవీ విరమణ చేస్తున్న హోమ్‌గార్డులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీసు కమిషనర్లు డిసిపిలు కృష్ణ ప్రసన్న, ఎస్‌విడి ప్రసాద్, హెూమ్‌గార్డ్సు కమాండెంట్ టి ఆనందబాబు, క్రైమ్ ఎడిసిపి రాజారావు, ఎఆర్ ఎడిసిపి కె కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

ప్రీమియం సేవలపై మాస్టర్ కార్డ్ అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికులకు ప్రీమియం సేవలను అందించేందుకు మాస్టర్ కార్డ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందని మాస్టర్ కార్డ్ మార్కెటింగ్ అధికారి రాజా మున్నార్ ఒక ప్రకటనలో తెలిపారు. గొప్ప సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సహజ సంపదలను హైలైట్ చేసేందుకు మాస్టర్ కార్డ్ ప్రఖ్యాత ప్రైస్‌లెస్ ప్రోగ్రామ్‌తో సహా గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌లను ప్రభావితం చేస్తుందని తెలిపారు. విభిన్న అవసరాలున్న ప్రయాణికుల కోసం సంయుక్తంగా మార్కెటింగ్ క్యాంపెయిన్‌ను అమలు చేస్తూ.. సురక్షితమైన, బాధ్యతాయుతమైన డిజిటల్ చెల్లింపు పద్ధతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ వాటాదారులను కలుపుకుని వెళ్లడం ద్వారా ఇది పర్యాటక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేస్తోందని వెల్లడించారు.

వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

ప్రజాశక్తి-విజయవాడ : నగర ప్రజలు వీధి కుక్కల భారిన పడకుండా, వాటి నియంత్రణకు జంతు ప్రేమికుల సహకారం ఎంతో ఆవసరమని ప్రజారోగ్య విభాగం అధికారులు పేర్కొన్నారు. విఎంసి కార్యాలయంలో జంతు ప్రేమికులతో ప్రజారోగ్య విభాగం అధికారులు శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య విభాగం అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వీధి కుక్కల బారిన పడి నగర ప్రజలు పలు రకాల ప్రమాదాలకు లోనవుతున్నారని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వీధి కుక్కలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. వీధి కుక్కల కోసం ప్రత్యేకంగా ఆహారం పెట్టు ప్రదేశాలను ఏర్పాటు చేశారన్నారు. వీటన్నిటికీ జంతు ప్రేమికుల సహకారం ఎంతో ముఖ్యమని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేస్తున్నారని తెలిపారు. నగర పరిధిలోని ఆసుపత్రులకు, విద్యాసంస్థలకు, వారి ప్రాంగణంలో వీధి కుక్కలు రాకుండా కంచెను ఏర్పాటు చేసుకొని, వారి సంస్థ నుండి ప్రత్యేకంగా ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించడమే కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండేటట్లు చర్యలు తీసుకోవాలంటూ నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ట్ సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రుయాలిటీ టు యానిమల్స్ (డిఎస్‌పిసిఎ) సభ్యులు యం. వెంకటేశ్వరరావు, జంతు ప్రేమికులు, సిబ్బంది పాల్గొన్నారు.